www.vaarthavedhikasurya.com
PRGI NO: TGTEL/25/A0305
# వార్త వేదిక సూర్య
తెలుగు దినపత్రిక
VAARTHA VEDHIKA SURYA - TELUGU DAILY

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ కుటుంబ సభ్యులు, మీ బంధువులు, మీ ఆఫీసులో ఉద్యోగులు ఏవరైనా రిటైర్డ్ అవుతున్నారా ! అయితే వారికి మీరు శుభాకాంక్షలు తెలుపాలనుకుంటున్నారా

మా వార్త వేదిక సూర్య దినపత్రిక ద్వారా తెలియజేయగలరు.

పూర్తి వివరాలకు ఈ క్రింది నెంబర్లను సంప్రదించగలరు.
సెల్: 9985389183, 7386949183

| తెలంగాణ | సోమవారం | 16 -02 -2026 | సంపుటి: 01 | సంచిక : 261 | పేజీలు : 08 | వెల :05/- | ఎడిటర్ : పోలోజు శ్రీనివాస చారి |
|---|---|---|---|---|---|---|---|
| Telangana | Monday | 16 -02-2026 | Volume: 01 | Issue: 261 | Pages: 08 | Cost :05/ | Editor: POLOJU SRINIVASA CHARY |

# నల్లమలలో మహా పుణ్యక్షేత్రం



**- ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి.**

- బంజారాల ఆరాధ్యదైవానికి క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తా.
- ప్రపంచ స్థాయి నిర్మాణానికి సీఎం ప్రకటన.
- తండాలకు రోడ్లు, పాఠశాలలు, మౌలిక వసతులపై దృష్టి.
- సేవాలాల్ జయంతి ఉత్సవాలు అక్కడే నిర్వహణ.






**వార్త వేదిక సూర్య, హైదరాబాద్ :** బంజారాల ఆరాధ్యదైవం సంత్ శ్రీ సేవాలాల్ మహరాజ్ పుణ్యక్షేత్రాన్ని నల్లమల అటవీ ప్రాంతంలో నిర్మిస్తామని ముఖ్యమంత్రి ఎ. రేవంత్ రెడ్డి ప్రకటించారు. వచ్చే ఏడాది సేవాలాల్ జయంతి **మిగతా 2 లో...**

## అశ్వక్రీడల పోటీలు ప్రారంభం

- సరిహద్దు భద్రతా దళ అకాడమీలో డైరెక్టర్ జనరల్ ప్రవీణ్ కుమార్ ప్రారంభం.
- దేశవ్యాప్తంగా 19 జట్లు పాల్గొనడం విశేషం.
- పోలీసు దళాల మధ్య సమన్వయానికి వేదిక.



**వార్త వేదిక సూర్య, టేకన్‌పూర్ (మధ్యప్రదేశ్)):** మధ్యప్రదేశ్ రాష్ట్రంలోని టేకన్‌పూర్, గ్వాలియర్‌లో ఉన్న సరిహద్దు భద్రతా దళ అకాడమీలో 44వ అఖిల భారత **మిగతా 2 లో...**

## ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

- తెలంగాణ జాగృతి కార్యాలయంలో ప్రత్యేక పూజలు.
- జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత.
- భోగ్ బండార్ నిర్వహణ.


2

## శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తజనం!


2 లో

- తెలంగాణలో శివనామస్మరణ.
- దక్షిణ కాశీ'లో కిక్కిరిసిన క్యూలైన్లు.
- గోదావరి తీరాన శివనామస్మరణ.
- ఆలయాల్లో ఆధ్యాత్మిక సాంస్కృతిక జాతర.
- కట్టుదిట్టమైన ఏర్పాట్లు: భక్తుల సేవలో ఆర్టీసీ, పోలీస్ యంత్రాంగం.
- రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారికి పట్టువస్త్రాలు.



## కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీకి మెజారిటీ లేదు

- మంత్రి పొన్నం ప్రభాకర్.
- నిజామాబాద్ మాదిరిగానే ఇక్కడ కూడా స్పష్టమైన ఆధిక్యం లేదని వ్యాఖ్య.
- డెమొక్రటిక్ విధానంలోనే మేయర్ ఎన్నిక జరగాలని స్పష్టం.



**వార్త వేదిక సూర్య, కరీంనగర్, ఫిబ్రవరి 15:**

కరీంనగర్ మున్సిపల్ కార్పొరేషన్‌లో బీజేపీకి స్పష్టమైన మెజారిటీ లేదని మంత్రి పొన్నం ప్రభాకర్ పేర్కొన్నారు. నిజామాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ **మిగతా 2 లో...**

## కొత్తగూడెంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు

- మంత్రి పొంగులేటి సమక్షంలో కాంగ్రెస్‌లోకి ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు.
- సిపిఎం మద్దతుతో 28కి చేరిన కాంగ్రెస్ బలం.
- మేయర్ పదవిని చెరి రెండున్నర సంవత్సరాల చొప్పున పంచుకునే ఒప్పందం.

## మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అరాచకాలు

- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్.
- తెలంగాణ భవన్‌లో ప్రెస్‌మీట్.
- పారదర్శకంగా మేయర్, చైర్మన్ ఎన్నికలు జరపాలని డిమాండ్.

2



# నల్లమలలో మహా పుణ్యక్షేత్రం

**మొదటిపేజీ తరువాయి...** ఉత్సవాలను అక్కడే నిర్వహించేలా, గిరిజనుల సంస్కృతి, సంప్రదాయాలు ప్రతిబింబించేలా అత్యద్భుతంగా క్షేత్రాన్ని అభివృద్ధి చేస్తామని తెలిపారు. ఇప్పటికే 20 ఎకరాల భూమిని కేటాయించినట్లు వెల్లడించారు. ఆదివాసీలకు ఆదిలాబాద్‌లో నాగోబా దేవాలయం, మేడారంలో సమ్మక్కసారలమ్మ పుణ్యక్షేత్రం ఉన్నట్టుగా బంజారాలకు ప్రత్యేక క్షేత్రం లేదని సీఎం పేర్కొన్నారు. అందువల్ల ప్రపంచంలోనే విశిష్టమైన పుణ్యక్షేత్రంగా, గొప్ప పర్యాటక కేంద్రంగా తీర్చిదిద్దేందుకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు ఆదేశించారు. గిరిజన సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన సేవాలాల్ మహరాజ్ జయంతి కార్యక్రమంలో మంత్రి అడ్లూరి లక్ష్మణ్ కుమార్, ఎంపీ పోరిక బలరాం నాయక్ తదితరులు పాల్గొన్నారు. తెలంగాణలోని అన్ని తండాలు, గూడాలకు తప్పనిసరిగా బీటీ రోడ్లు ఉండాలని, ప్రతి గ్రామపంచాయతీలో పాఠశాల, పంచాయతీ భవనం నిర్మించాలని సీఎం సూచించారు. తాగునీరు, విద్యుత్ సరఫరా కల్పించడంతో పాటు అటవీ ప్రాంతాల్లో సోలార్



పంపుసెట్లను ఏర్పాటు చేయాలని అధికారులను దిశానిర్దేశం చేశారు. గిరిజనుల అభివృద్ధి కోసం సమగ్ర చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. సేవాలాల్ మహరాజ్ మానవజాతిని శాంతి, సన్మార్గంలో నడవాలని బోధించిన మహనీయుడని సీఎం పేర్కొన్నారు. తెలంగాణ రాష్ట్ర నిర్మాణంలో లంబాడా సోదరుల పాత్రను స్మరించుకుంటూ వారికి సంక్షేమం, అభివృద్ధి, గౌరవం అందించాల్సిన బాధ్యత ప్రభుత్వానిదని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సీఎం సేవాలాల్ మహరాజ్ విగ్రహానికి పుష్పాంజలి ఘటించి, బంజారాలు ప్రదర్శించిన ఉత్పత్తులను పరిశీలించారు.

# కరీంనగర్ కార్పొరేషన్‌లో బీజేపీకి మెజారిటీ లేదు

**మొదటిపేజీ తరువాయి...** ఎన్నికల్లో మొత్తం 60 సీట్లలో బీజేపీకి 28 సీట్లు మాత్రమే వచ్చాయని, అక్కడ పార్లమెంట్ సభ్యుడు మెజారిటీ లేదని ప్రకటించి ప్రతిపక్షంలో కూర్చుంటామని చెప్పారని గుర్తుచేశారు. కాంగ్రెస్‌తో పాటు ఇతర పార్టీలు మిగతా సీట్లు గెలుచుకున్నాయని, అక్కడి పరిస్థితి ఎలా మారుతుందో భవిష్యత్ నిర్ణయిస్తుందని అన్నారు. కరీంనగర్ కార్పొరేషన్‌లో మొత్తం 69 సభ్యులు ఉన్నారని, అందులో బీజేపీకి 30 మంది మాత్రమే ఉన్నారని వివరించారు. అయినప్పటికీ మేయర్ అవుతామని బండి సంజయ్ ప్రకటించడం రాజకీయంగా సమంజసం కాదని వ్యాఖ్యానించారు. గతంలో తమ పార్టీ 13 సీట్లు గెలిచినప్పటికీ కరీంనగర్‌లో మేయర్ పదవిని సాధించామని గుర్తుచేశారు. ఇప్పుడు కూడా అన్ని రాజకీయ పార్టీలు రాష్ట్ర ప్రభుత్వ సలహా సూచనల మేరకు వ్యవహరిస్తాయని, ముఖ్యమంత్రి లేదా మంత్రుల జోక్యం లేదని స్పష్టం చేశారు. స్థానికంగా గెలిచిన ప్రజా ప్రతినిధులే తమ ఆలోచనలకు అనుగుణంగా నిర్ణయం తీసుకుంటారని మంత్రి తెలిపారు. నిజామాబాద్‌లో మెజారిటీ లేకపోతే ఎలా ప్రతిపక్షంలో కూర్చోవాలనుకుంటే, కరీంనగర్‌లో కూడా అదే విధంగా వ్యవహరించాలని సూచించారు. డెమోక్రటిక్ పద్ధతిలో గెలిచిన కార్పొరేటర్లు మేయర్‌ను ఎన్నుకుంటారని, ముఖ్యమంత్రి లేదా మంత్రులు ప్రజా ప్రతినిధులను ప్రభావితం చేస్తారని చెప్పడం సరైంది కాదన్నారు. ప్రజాస్వామ్యంలో తాము ఎవరికి వ్యతిరేకం కాదని, బీజేపీ గెలిచిన 30 మందికీ, మిగతా 36 మందికీ శుభాకాంక్షలు తెలిపారు. కరీంనగర్ లాంటి మూడు లక్షల ఓటర్లున్న, తెలంగాణలోనే అత్యధిక డివిజన్లు కలిగిన కార్పొరేషన్ అభివృద్ధి కోసం మంచి పాలకవర్గం అవసరమని మంత్రి అభిప్రాయపడ్డారు. మెజారిటీ ఉంటే అడ్డుపడబోమని, ఎవరికీ వ్యతిరేకంగా వ్యవహరించబోమని స్పష్టం చేశారు. రాజకీయ లబ్ధి కోసమే కాకుండా అభివృద్ధి దిశగా సహకరిస్తామని, 16వ తేదీన ఏమవుతుందో చూడాలని పేర్కొన్నారు. ఎన్నికల తర్వాత ఇతర చోట్ల క్యాంపులు జరిగినా, ప్రస్తుతం కొత్తగా క్యాంపులు ఏర్పాటు చేయలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు.

# అశ్వక్రీడల పోటీలు ప్రారంభం

**మొదటిపేజీ తరువాయి...** పోలీసు అశ్వక్రీడల పోటీలు మరియు అశ్వదళ విధి సమ్మేళనాన్ని డైరెక్టర్ జనరల్ ప్రవీణ్ కుమార్ ప్రారంభించారు. దేశవ్యాప్తంగా పోలీసు దళాల క్రీడా ప్రతిభను ప్రదర్శించే ఈ జాతీయ స్థాయి పోటీకి విశేష ప్రాధాన్యం ఉంది. ఈ ప్రతిష్టాత్మక పోటీలో కేంద్ర సాయుధ పోలీసు దళాలు, వివిధ రాష్ట్ర పోలీసు బలగాల నుంచి మొత్తం 19 జట్లు పాల్గొంటున్నాయి. అడ్డంకులపై గుర్రపు దూకుడు, నృత్య విన్యాసాలు, గుఱ్ఱంపై ఆయుధ ప్రదర్శన, సమతుల్య ప్రదర్శనలు వంటి ఉత్కంఠభరిత విభాగాల్లో పోటీదారులు తమ నైపుణ్యం, ధైర్యం, క్రమశిక్షణను ప్రదర్శించనున్నారు. ఈ పోటీలు కేవలం క్రీడా వేడుక మాత్రమే కాకుండా, దేశవ్యాప్తంగా పోలీసు దళాల మధ్య సమన్వయం, పరస్పర విశ్వాసం, వృత్తిపరమైన స్నేహబంధాలను బలోపేతం చేసే వేదికగా నిలుస్తాయని అధికారులు పేర్కొన్నారు. శారీరక దృఢత్వం, మానసిక స్థైర్యాన్ని పెంపొందించడంలో అశ్వక్రీడలు కీలక పాత్ర పోషిస్తాయని తెలిపారు. దేశ సేవలో ఉన్న పోలీసు బలగాల సామర్థ్యాన్ని ప్రతిబింబించే ఈ పోటీలు విజయవంతం కావాలని ఆకాంక్షించారు.

# శైవక్షేత్రాలకు పోటెత్తిన భక్తజనం!

**వేములవాడ, వార్త వేదిక సూర్య:**

రాష్ట్రవ్యాప్తంగా మహా శివరాత్రి వేడుకలు ఆధ్యాత్మిక ఉత్సాహంతో అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచే భక్తులు ఆలయాలకు క్యూ కట్టారు. 'ఓం నమః శివాయ' మంత్రోచ్చారణలతో తెలంగాణలోని శైవక్షేత్రాలు ప్రతిధ్వనిస్తున్నాయి.

**ముఖ్య విశేషాలు:**

వేములవాడ రాజన్న క్షేత్రం: 'దక్షిణ కాశీ'గా పేరొందిన వేములవాడలో భక్తుల రద్దీ విపరీతంగా ఉంది. ఆలయ పునర్నిర్మాణ పనుల నేపథ్యంలో ఈసారి వేడుకలను అనుబంధ భీమేశ్వరాలయంలో నిర్వహిస్తున్నారు. రాష్ట్ర ప్రభుత్వం తరపున మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ స్వామివారికి పట్టువస్త్రాలు సమర్పించారు.

**కాళేశ్వరం:** జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని కాళేశ్వర ముక్తేశ్వర స్వామి ఆలయానికి భక్తులు పోటెత్తారు. పవిత్ర గోదావరి నదిలో స్నానాలు ఆచరించి భక్తులు స్వామివారిని దర్శించుకుంటున్నారు.

**కీసరగుట్ట:** హైదరాబాద్ సమీపంలోని కీసరగుట్ట రామలింగేశ్వర స్వామి ఆలయం భక్తజన సంద్రమైంది. వేలాదిమంది భక్తులు అభిషేకాలు, ప్రత్యేక పూజల్లో పాల్గొంటున్నారు.

ప్రభుత్వ ఏర్పాట్లు: భక్తుల సౌకర్యార్థం 2,243 ప్రత్యేక బస్సులను నడుపుతోంది. మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం (మహాలక్ష్మి పథకం) ఈ ప్రత్యేక బస్సుల్లోనూ వర్తిస్తుండటంతో మహిళా భక్తుల సంఖ్య భారీగా పెరిగింది.

నేటి ప్రత్యేక కార్యక్రమాలు (ఫిబ్రవరి 16):

మహా శివరాత్రి జాగరణ అనంతరం సోమవారం తెల్లవారుజామున అన్ని ప్రధాన ఆలయాల్లో లింగోద్భవ కాల మహన్యాస పూర్వక రుద్రాభిషేకం జరగనుంది. అనంతరం శివపార్వతుల కల్యాణ మహోత్సవాలను అత్యంత వైభవంగా నిర్వహించేందుకు అర్చకులు ఏర్పాట్లు చేశారు.

**గమనిక:** భక్తుల రద్దీ దృష్ట్యా వేములవాడ, శ్రీశైలం వంటి క్షేత్రాల్లో పోలీసులు భారీ బందోబస్తు ఏర్పాటు చేశారు. దర్శనానికి గంటల సమయం పడుతుండటంతో వేచి ఉండే భక్తుల కోసం మంచినీరు, పాలు పంపిణీ చేస్తున్నారు.

# ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి వేడుకలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, వార్త వేదిక సూర్య:**

బంజారాల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ 287వ జయంతి సందర్భంగా తెలంగాణ జాగృతి కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత పాల్గొని సేవాలాల్ విగ్రహానికి పూలమాలలు అర్పించారు. బంజారా సంప్రదాయాల మధ్య ఆధ్యాత్మిక వాతావరణంలో కార్యక్రమం కొనసాగింది. ఈ సందర్భంగా భోగ్ బండార్ నిర్వహించి, సేవాలాల్ విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. బంజారా పూజారులు వేదమంత్రోచ్చారణల మధ్య ప్రార్థనలు నిర్వహించి సమాజ శ్రేయస్సు కోరారు. సేవ, సత్యం, సమానత్వం అనే విలువలను సేవాలాల్ బోధించారని పలువురు నాయకులు గుర్తుచేశారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎల్ రూప్ సింగ్, పలువురు బంజారా పూజారులు, జాగృతి బంజారా నాయకులు పాల్గొన్నారు. బంజారా సమాజ ఐక్యత, సంస్కృతి పరిరక్షణకు తెలంగాణ జాగృతి కట్టుబడి ఉందని తెలిపారు. సంత్ సేవాలాల్ ఆశయాల మార్గంలో సమాజ అభివృద్ధి కొనసాగాలని, యువత ఆయన బోధనలను అనుసరించాలని నాయకులు పిలుపునిచ్చారు. జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ముగిశాయి.




# కొత్తగూడెంలో మారుతున్న రాజకీయ సమీకరణాలు



**కొత్తగూడెం, ఫిబ్రవరి 15, వార్త వేదిక సూర్య:**

కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్‌లో రాజకీయ సమీకరణాలు మారుతున్నాయి. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి సమక్షంలో ఐదుగురు స్వతంత్ర కార్పొరేటర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ పరిణామంతో కార్పొరేషన్‌లో అధికార సమీకరణాలు కీలక మలుపు తిరిగాయి. సిపిఎం మద్దతుతో కలిపి కాంగ్రెస్ బలం 28కి చేరినట్లు సమాచారం. ఈ మార్పుతో కార్పొరేషన్‌లో కాంగ్రెస్ పార్టీ ఆధిపత్యం బలపడినట్లు పార్టీ వర్గాలు పేర్కొంటున్నాయి. స్థానిక రాజకీయాల్లో ఈ పరిణామం చర్చనీయాంశమైంది. మేయర్ పదవిని చెరి రెండున్నర సంవత్సరాల చొప్పున పంచుకునేలా సిపిఐకాంగ్రెస్ మధ్య ఒప్పందం కుదిరినట్లు తెలుస్తోంది. ఈ అవగాహనతో కార్పొరేషన్ పరిపాలనలో స్థిరత్వం తీసుకురావాలనే ఉద్దేశం ఉన్నట్లు పార్టీ నాయకులు చెబుతున్నారు. కొత్తగూడెం కార్పొరేషన్‌లో జరిగిన ఈ పరిణామం జిల్లా రాజకీయాల్లో ప్రభావం చూపే అవకాశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. రానున్న రోజుల్లో అధికార మార్పిడి, మేయర్ ఎన్నికల ప్రక్రియపై స్పష్టత వచ్చే అవకాశముంది.

# మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ అరాచకాలు

**హైదరాబాద్, ఫిబ్రవరి 15, వార్త వేదిక సూర్య:**

తెలంగాణ భవన్‌లో నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో భారత రాష్ట్ర సమితి ప్రధాన కార్యదర్శి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ మున్సిపల్ ఎన్నికల సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అరాచకాలకు పాల్పడుతోందని ఆరోపించారు. బీఆర్ఎస్ పార్టీకి ఓట్లు వేసిన ప్రజలకు కృతజ్ఞతలు తెలిపారు. మున్సిపల్ ఎన్నికల్లో తమ పార్టీకి ముప్పై శాతానికి పైగా ఓట్లు వచ్చాయని పేర్కొన్నారు. 2020లో జరిగిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి నాలుగు మున్సిపాలిటీలు మాత్రమే వచ్చాయని గుర్తుచేశారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక శాఖలను తన వద్ద ఉంచుకుని ప్రజాస్వామ్యాన్ని పరిహాసం చేస్తున్నారని విమర్శించారు. మున్సిపల్, హోం, విద్యా శాఖలను తన వద్ద ఉంచుకోవడంతో అధికార దుర్వినియోగం జరుగుతోందని ఆరోపించారు. మున్సిపల్ శాఖ ముఖ్యమంత్రి వద్ద ఉండటంతో ఆస్తి వ్యాపారం పూర్తిగా పడిపోయిందని వ్యాఖ్యానించారు. మున్సిపల్ ఎన్నికలను వారం రోజుల్లోనే ముగించారని, అభ్యర్థులను ఎంపిక చేసుకునే సమయం కూడా ఇవ్వలేదన్నారు. నామినేషన్లు వేయడానికి వచ్చిన అభ్యర్థులను బయటపెట్టిన ఘటనలు జరిగాయని ఆరోపించారు. వికారాబాద్ సభలో హస్తం గుర్తుకు ఓటు వేయాలని ముఖ్యమంత్రి చెప్పినా ఎన్నికల సంఘం నోటీసులు ఇవ్వలేదని అన్నారు. మోడల్ నియమావళిని ఎవరైనా ఉల్లంఘిస్తే ఎన్నికల సంఘం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సంగారెడ్డిలో జగ్గారెడ్డి, నిజామాబాద్‌లో ధర్మపురి అరవింద్ పోలీసులను దూషించారని, జగ్గారెడ్డి రౌడీషీటర్లతో వచ్చి హోంగార్డులను అవమానించారని పేర్కొన్నారు. శివకుమార్ యాదవ్ అనే సీఐకి ప్రెసిడెన్షియల్ అవార్డు వచ్చిన విషయాన్ని గుర్తుచేస్తూ, అధికారులపై దాడులు సహించబోమన్నారు. బీఆర్ఎస్‌కు 788 వార్డులు వచ్చాయని, తమ పార్టీకి 15 శాతం ఓట్లు వచ్చాయని ప్రచారం చేయడం తప్పుడు సమాచారమని ఆరోపించారు. కొన్ని పత్రికలు ముఖ్యమంత్రి ఆశయాలకు అనుగుణంగా విషం చిమ్ముతున్నాయని వ్యాఖ్యానించారు. 2020లో బీఆర్ఎస్ 110 మున్సిపాలిటీలు గెలిచిందని, ప్రస్తుతం 36 మున్సిపాలిటీలు హంగ్‌లో ఉన్నాయని తెలిపారు. హంగ్ మున్సిపాలిటీలను ఏమైనా చేసి కాంగ్రెస్ గెలవాలని ఆదేశాలు ఇచ్చారని ఆరోపించారు. చైర్మన్, మేయర్ ఎన్నికలను పారదర్శకంగా నిర్వహించాలని, ప్రజాస్వామ్యాన్ని కాపాడాలని డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ కోరారు.

# రంగారెడ్డి

## బౌద్ధనగర్ లో ఘనంగా మహాశివరాత్రి వేడుకలు

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 15(వార్త వేదిక సూర్య)**

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆదివారం బౌద్ధనగర్ డివిజన్ శివాలయంలో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కంది శైలజ శ్రీకాంత్ కుటుంబ సభ్యులతో పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు స్వీకరించారు. అనంతరం ఈ సందర్భంగా ఆదివారం ఆమె మీడియాతో మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క శివుని ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ కంది నారాయణ తదితరులున్నారు



## మహా శివరాత్రి సందర్భంగా పలు ఆలయంలో పూజ కార్యక్రమంలో పాల్గొన్న మాజీ కార్పొరేటర్ - కొంతం దీపిక నరేష్

**సికింద్రాబాద్, ఫిబ్రవరి 15(వార్త వేదిక సూర్య)**

మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆదివారం 200 సంవత్సరాల ఓల్డ్ శివాలయం మనోహర్ థియేటర్ రెజిమెంటల్ బజార్ నందు, 200 సంవత్సరాల ఓల్డ్ కాశి విశ్వనాథ ఆలయం రెజిమెంటల్ బజార్, 100 సంవత్సరాల ఓల్డ్ పెనుగుల మల్లన్న టెంపుల్ రెజిమెంటల్ బజార్ మెయిన్ రోడ్, 100 సంవత్సరాల ఓల్డ్ వీరభద్ర స్వామి టెంపుల్ అజంతా స్వీట్స్ మోండా మార్కెట్ పలు ప్రాంతాల్లో ఘనంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా మాజీ కార్పొరేటర్ కొంతం దీపిక నరేష్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించి మొక్కులు చెల్లించుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... రాష్ట్ర ప్రజలందరికి ఆ యొక్క శివుని ఆశీస్సులు ఎల్లపుడూ ఉండాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షులు జితూగుప్తా, ప్రశాంత్ జైన్, కమిటీ సభ్యులు నరేందర్, రాహుల్ యాదవ్, సాయి, గణేష్, నర్సింగ్, హరి, రాహుల్ పాల్గొన్నారు



## మహాశివరాత్రి సందర్భంగా శ్రీ మచిలీశ్వరా వీరభద్రం స్వామి టెంపుల్ లో ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ప్రత్యేక పూజలు

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 15 ( వార్త వేదిక సూర్య )**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ నార్సింగి విభాగం పరిధిలోని మంచిరేవులలో వెలసిన శ్రీ మచిలీశ్వరా వీరభద్రం స్వామి టెంపుల్ ను దర్శించుకున్నారు. ఆలయానికి చేరుకున్న ఎమ్మెల్యేకు అర్చకులు, కమిటీ సభ్యులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే స్వామివారికి భక్తిశ్రద్ధలతో శివాభిషేకం నిర్వహించారు. అనంతరం ప్రత్యేక పూజలు చేసి, నియోజకవర్గ ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని పరమశివుడిని ప్రార్థించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మహాశివరాత్రి మన సంస్కృతిలో అత్యంత పవిత్రమైన రోజు అని, భక్తులందరూ భక్తి భావంతో జరుపుకునే ఈ పర్వదినాన పురాతన ఆలయాన్ని దర్శించుకోవడం ఆనందంగా ఉందన్నారు. ఆలయ అభివృద్ధికి, భక్తుల సౌకర్యాల కోసం తగిన చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ప్రతినిధులు, స్థానిక నాయకులు మరియు పెద్ద సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

## పుప్పాలగూడలో మహా శివరాత్రి సందర్భంగా దశమ వార్షిక "శివోహం" ఆర్ట్ క్యాంప్

### 32 మంది చిత్రకారులతో పరమశివుని వైవిధ్యభరిత రూపాలు

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 15 ( వార్త వేదిక సూర్య ) :**

మహా శివరాత్రిని పురస్కరించుకుని నెక్నంపూర్ డివిజన్ పరిధిలోని పుప్పాలగూడలో ఉన్న సెక్రటేరియట్ కాలనీ కమ్యూనిటీ హాల్‌లో గత మూడు రోజులుగా వైవిధ్యభరితంగా దశమ వార్షిక "శివోహం" ఆర్ట్ క్యాంప్ నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమాన్ని కాళీపట్నం ఆర్ట్ అకాడమీ మరియు శ్రీరాంనగర్ వెల్ఫేర్ అసోసియేషన్ సంయుక్తంగా నిర్వహించాయి. మొత్తం 32 మంది పేరొందిన చిత్రకారులు పాల్గొని పరమశివుని విభిన్న రూపాలలో అద్భుతమైన చిత్రపటాలను ఆవిష్కరించారు. క్యాంప్‌లో ఏకాగ్రతతో చిత్రాలు వేస్తున్న కళాకారులకు వి ఆర్ 4 సహయోగ్ చారిటబుల్ ట్రస్టు ఆధ్వర్యంలో ప్రతి రోజు సాయంత్రం కారం పూస, తేనీరు అందించి వారికి సేదతీర్చే ప్రయత్నం చేశామని మేనేజింగ్ ట్రస్టీ అందె లక్ష్మణ్ రావు తెలిపారు. ఈ సందర్భంగా ఆదివారం శివా మెడికల్ వారి సౌజన్యంతో ఉచిత ఆరోగ్య శిబిరం కూడా నిర్వహించారు. సేవలందించిన ప్రముఖ వైద్యులు జి.వి.ఎస్ రావు, శ్రీకాంత్, శశిధర్ రావు, ఆదిత్య శ్రీనివాస్, శృతి తదితరులను సన్మానించారు. అనంతరం పాల్గొన్న కళాకారులకు సన్మాన పత్రాలు అందజేశారు. ముఖ్య అతిథిగా హాజరైన డాక్టర్ జి.వి.ఎస్ రావు కళాకారులకు ప్రోత్సాహకంగా, నిర్వాహకులకు తన వంతుగా చెక్కును అందజేశారు. డాక్టర్ రావు మాట్లాడుతూ, కన్నుల పండుగలా ఉన్న ఈ కార్యక్రమానికి రావడం తన అదృష్టమని, భవిష్యత్తులో కూడా సహాయ సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమానికి సహకరించిన వారికి మెమెంటోలు అందించి దుశ్శాలువ్వాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో డి. మనోహర్, రామకృష్ణ రెడ్డి, బత్తుల బాపూజీ, సూర్యనారాయణ, శివరామకృష్ణ, రామకృష్ణ, రాంప్రతాప్, పానుగంటి వెంకటేష్, రాంబాబు, ట్రస్టు కార్యదర్శిని సుమనళిని, కోశాధ్యక్షుడు హరి హరనాథ్ రెడ్డి, ప్రతినిధులు బొడ్డు శ్రీధర్, దేవి ప్రియ తదితరులు పాల్గొన్నారు.




## సేవాలాల్ మహారాజ్ చూపిన మార్గంలో నడవాలి. - బీజేపీ నియోజకవర్గం ఇంచార్జ్ తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 15 ( వార్త వేదిక సూర్య) :**

రాజేంద్రనగర్ నియోజకవర్గ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్‌లో బంజారాల ఆరాధ్య దైవం సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి సందర్భంగా నిర్వహించిన కార్యక్రమం ఘనంగా జరిగింది. ఈ వేడుకలకు ముఖ్య అతిథిగా రాజేంద్రనగర్ నియోజకవర్గ బీజేపీ ఇంచార్జ్, మైలార్ దేవ్ పల్లి డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి హాజరయ్యారు. ఆయనతో పాటు డివిజన్ బీజేపీ నాయకులు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ హిందూ ధర్మం గొప్పత నాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన మహాను భావుడు సంత్ సేవాలాల్ మహారాజ్ అని కొనియా డారు. బంజారా సమాజానికి దారిదీపంగా నిలిచిన ఆ మహాత్ముడికి శతకోటి వందనాలు సమర్పించారు. ఆయన చూపిన మార్గంలో నడుచు కుంటూ, ఆయన సిద్ధాంతాలను ఆచరిస్తూ సమాజ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివిజన్ అధ్యక్షుడు పాండు గోపాల్ నాయక్, యాదవ్, సంతు గౌడ్, చెన్నై విజయ్, సోమల నాయక్, బాబు లక్ష్మణ్ నాయక్, గోపాల్ పతావత్, హీరా లాల్, వేముల నాయక్, కురుమూర్తి, బొమ్మరాజు నరసింహ, సిహెచ్ వెంకటరమణ, మధుసూదన్ రెడ్డి, బబ్లు, శంకర్ రెడ్డి, అమర్, రామారావు, శేఖర్ మరియు బస్తీ వాసులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



## భక్తిశ్రద్ధలతో మహాశివరాత్రి వేడుకలు

### పురాతన దేవాలయంలో పూజలు నిర్వహించిన తోకల శ్రీనివాస్ రెడ్డి

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 15 ( వార్త వేదిక సూర్య ) :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని రాజేంద్రనగర్ నియోజకవర్గ వ్యాప్తంగా శివనామస్మరణ మారుమోగింది. నార్సింగి మున్సిపాలిటీ పరిధిలోని మంచిరేవుల పురాతన శివాలయంలో రాజేంద్రనగర్ నియోజకవర్గ ఇన్-ఛార్జ్ మరియు డివిజన్ కార్పొరేటర్ తోకల శ్రీనివాస్ రెడ్డి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆదివారం ఉదయం ఆలయానికి చేరుకున్న ఆయనకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం స్వామివారికి అభిషేకాలు, బిల్వార్చనలు నిర్వహించి మొక్కులు తీర్చుకున్నారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ.. ఆ పరమశివుని కృపాకటాక్షాలు నియోజకవర్గ ప్రజలందరిపై ఉండాలని ఆకాంక్షించారు. ప్రతి ఇంటా ఆయురారోగ్యాలు, ఐశ్వర్యాలు వెల్లివిరియాలని, భక్తిభావంతో జరుపుకునే ఈ పండుగ ప్రజల జీవితాల్లో వెలుగులు నింపాలని కోరుకుంటూ అందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ మరియు డివిజన్ పరిధిలోని ముఖ్య నాయకులు, భారీ సంఖ్యలో కార్యకర్తలు మరియు భక్తులు పాల్గొన్నారు.



## వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో వైభవంగా 'శివ సహస్రనామ యజ్ఞం'

- శ్రీ శ్రీ శివానంద స్వాముల వారి చేతుల మీదుగా వేడుకలు.
- భక్తులకు భారీగా ప్రసాద వితరణ.

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 15 ( వార్త వేదిక సూర్య ) :**

పర్వదినాన్ని పురస్కరించుకుని స్థానిక శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో ఆలయ కమిటీ చైర్మన్ సోమ శ్రీనివాస్ గుప్తా ఆధ్వర్యంలో ఆధ్యాత్మిక వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఆలయ కమిటీ ఆధ్వర్యంలో శివుడికి ప్రత్యేక అభిషేకాలు, 32వ శ్రీ శివ సహస్రనామ యజ్ఞం కనులపండువగా జరిగాయి. ఈ యజ్ఞాన్ని పరమ పూజ్యులు శ్రీ శ్రీ శివానంద స్వాముల వారు స్వయంగా తన చేతుల మీదుగా నిర్వహించడం విశేషం. స్వామీజీ పర్యవేక్షణలో జరిగిన ఈ కార్యక్రమంలో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని శివనామ స్మరణతో పులకించి పోయారు. దేవాలయానికి విచ్చేసిన భక్తులకు తీర్థ ప్రసాదాలను అందజేశారు. దాతల సహకారంతో 'అమావాస్య అన్న ప్రసాదం' వితరణ చేపట్టారు. ముఖ్యంగా ఉపవాస దీక్షలో ఉన్న భక్తుల సౌకర్యార్థం వివిధ రకాల పండ్లు, ఫలహారాలను ఆలయ కమిటీ వారు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ సోమ శ్రీనివాస్ గుప్తా మాట్లాడుతూ.. ప్రతి ఏటా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని భక్తుల సౌకర్యార్థం ఇలాంటి సేవా కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో మాజీ అధ్యక్షులు అర్థం లక్ష్మయ్య గుప్తా, వీరబొమ్మ సురేష్ గుప్తా, ఎదిరే సత్యనారాయణ గుప్తా, పానుగంటి శేఖర్ గుప్తా, సరాబు అనంతరాం గుప్తా, ఓరుగంటి భద్రయ్య గుప్తా, అలాగే యువజన సంఘం అధ్యక్షులు గుడిపల్లి శేఖర్ గుప్తా, మండల అధ్యక్షులు వనమాల సురేష్ గుప్తా, సంపత్, బాలరాజ్, పాండు, ఆంజనేయులు, రఘుచారి, గుడిపల్లి రవికుమార్ గుప్తా, వలకొండ విజయకుమార్ గుప్తా మరియు ఇతర భక్తులు భారీగా పాల్గొన్నారు.





# మహాశివరాత్రి సందర్భంగా శ్రీ కేదారేశ్వర దేవాలయం లో మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్ గౌడ్ ప్రత్యేక పూజలు





**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 15 ( వార్త వేదిక సూర్య ) :**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పద్మశాలిపురంలోని శ్రీ కేదారేశ్వర దేవాలయం, టీఎస్ కాలనీ శివాలయం మరియు ఆదర్శ కాలనీ శివాలయాల్లో మాజీ కార్పొరేటర్ ప్రేమ్‌దాస్ గౌడ్ ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు, అర్చనలు చేసి ప్రాంత ప్రజల సుఖశాంతులు కోరుతూ ప్రార్థనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మహాశివరాత్రి పర్వదినం ప్రతి భక్తుడికి ఆధ్యాత్మిక చైతన్యం కలిగించే పవిత్రమైన రోజు అని అన్నారు. పరమేశ్వరుని ఆశీస్సులతో ప్రాంత ప్రజలు సుఖశాంతులతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నారు. సమాజంలో ఐక్యత, సహకారం పెంపొందాలని, యువత మంచి మార్గంలో నడవాలని ఆకాంక్షించారు. దేవాలయాలు ధార్మిక కేంద్రాలే కాకుండా సామాజిక సేవా కార్యక్రమాలకు కూడా వేదికలుగా మారాలని తెలిపారు. భక్తులందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు కాశిగారి యాదగిరి, గట్టయ్య, సీతారామయ్య పాల్, ఎర్ర నవీన్, బసప్ప, బాస మహేందర్, సీతారాం, పాండు, మామిడి చెట్టు యాదగిరి, భూపతి రెడ్డి, కూరపాటి బాలస్వామి, అదేవిధంగా ఆదర్శ కాలనీలో పుణ్య కృష్ణయ్య, దొంత రాజు, ఉడేచర్ల మల్లేష్, ఒగ్గు జనార్ధన్, లక్ష్మణ్ తదితరులు హాజరై పూజల్లో పాల్గొన్నారు.

# డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో వీధి లైట్స్ అందజేత

**రామన్నపేట (వార్త వేదిక సూర్య):**

మునిపంపుల గ్రామ బోటిమిది గూడెంలో డెవలప్మెంట్ కమిటీ ఆధ్వర్యంలో 12 వీధి దీపాలు 2 గడియారలు, మరియు జనరల్ నాలెడ్జి బుక్స్ గ్రామస్తులకి అందజేశారు. డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షులు ఏడవెల్లి నరేష్ మాట్లాడుతూ బోటిమిది గూడెం అభివృద్ధి కోసం తమ కమిటీ సభ్యులు ఛాయా శక్తుల పనిచేస్తామని, గూడెం డెవలప్మెంట్ తమ కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమం లో గ్రామ సర్పంచ్ బొడ్డుపల్లి వేంకటేశం , ఉపసర్పంచ్ తాళ్ల క్రాంతి కుమార్, 9 వ వార్డు సభ్యులు మేకల జలేందర్, గ్రామ మాజీ సర్పంచులు డోగిపర్తి జానకి రాములు , కట్ట యాదయ్య , కునూర్ రవికుమార్, డెవలప్మెంట్ కమిటీ కార్యదర్శి తెల్కపల్లి గిరి , సహాయ కార్యదర్శి అదొండా హరినాథ్,ఉపాధ్యక్షులు కోమిరె ప్రశాంత్ , గ్రామస్తులు మామిండ్ల నాగార్జున ,ఏడవెల్లి పెద్దబిక్షం , కోమిరె తిరుమలేష్ ,తోలుపునూరి చంద్రశేఖర్ ,నిమ్మల కిరణ్, ఏడవెల్లి మత్స్యగిరి, మేకల కుమార్,తెల్కపల్లి వెంకటేష్, శిరీషాల స్వామి,రావుల నరేష్, శిరీషాల కళ్యాణ్,అదొండా శివశంకర్, కోమిరె ప్రవీణ్, కోమిరె శ్రీజన్, పీట్ల రాకేష్ తదితర కమిటీ సభ్యులు పాల్గొన్నారు.



# బాబుల్ రెడ్డి నగర్ శివాలయంలో మహాశివరాత్రి వేడుకలు.

## ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్ దర్శనం

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 15 ( వార్త వేదిక సూర్య ) :**

అత్తాపూర్ సర్కిల్ పరిధిలోని బాబుల్ రెడ్డి నగర్ శివాలయంలో మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని ప్రత్యేకంగా అలంకరించి వేడుకలను భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి స్థానిక ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై, పరమేశ్వరుని దర్శించుకొని ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహాశివరాత్రి పర్వదినం ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందించే పవిత్రమైన రోజు అని తెలిపారు. భక్తులు ఉపవాస దీక్షలు పాటిస్తూ శివనామ స్మరణలో నిమగ్నమవడం ద్వారా మనసుకు ప్రశాంతత లభిస్తుందని అన్నారు. ప్రజలందరికీ శివుడి ఆశీస్సులు ఉండాలని, సుఖసంతోషాలతో జీవించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం లో బాబుల్ రెడ్డి నగర్ కాంగ్రెస్ మాజీ వార్డ్ మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా, ప్రేమ్ గౌడ్ సంతోష్ గౌడ్. గోపాల్ నాయక్ హీరాలాల్ గోపాల్ కిషన్ నాయక్ కిషోర్ జగన్ మల్లేష్ సురేష్ కే ఎస్ రెడ్డి గట్టయ్య తది తరులు పాల్గొన్నారు



# మహేశ్వరంలో భక్తులతో కిటకిటలాడిన శ్రీ శివ గంగ రాజరాజేశ్వర దేవి ఆలయం

- భక్తులు కోరికలు తీర్చే కొంగు బంగారంగా శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయం.
- ఘనంగా ప్రారంభమైన శివ గంగ రాజరాజేశ్వరి బ్రహ్మోత్సవాలు.
- అతి పురాతన చారిత్రాత్మక దేవాలయం శ్రీ శివగంగ రాజరాజేశ్వరి దేవాలయం.
- బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తులకు అన్ని ఏర్పాట్లు.
- శివగంగ ఆలయ చైర్మన్ అల్లె కుమార్ పాలకవర్గం ఆలయ ఈవో మురళీకృష్ణ .
- బ్రహ్మోత్సవాల్లో ఎలాంటి ఇబ్బందులు కలవకుండా ముందస్తుగా పోలీసులు ద భారీ బందోబస్తు.



**మహేశ్వరం, ఫిబ్రవరి 15 వార్త వేదిక సూర్య**

మహేశ్వరం మండల కేంద్రంలో కొలువుదీరిన శ్రీ శివగంగ రాజరాజేశ్వర దేవి ఆలయంలో భక్తులు కోరిన కోరికలు ఇచ్చే కొంగు బంగారం శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయ బ్రహ్మోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి,ఈ దేవాలయానికి నాలుగు శతాబ్దాల చరిత్ర ఉంది. 1673-1680 మధ్య కాలంలో గోల్కొండ నవాబు తానీషా కాలంలో సేనాధిపతులుగా పనిచేసిన అక్కన్న, మాదన్నలు ఈ ఆలయాన్ని కట్టించారని తెలుస్తుంది. అక్కన్న, మాదన్నలు హత్యకు గురవ్వడంతో ఈ ఆలయం ప్రభావం కొంచెం తగ్గడంతోపాటు 1687లో ఔరంగజేబు దండయాత్ర చేసి, రాతితో నిర్మించిన ఈ ఆలయాలను ధ్వంసం చేశాడు. అప్పటి నుంచీ 1979 వరకూ ఈ ఆలయం పూర్తిగా శిథిలావస్థలోనే ఉండిపోయింది. 1980లో ఆలయ పునరుద్ధరణకు శ్రీకారం చుట్టి, కాశీ నుంచి తీసుకువచ్చిన శివలింగాన్ని ప్రధాన ఆలయంలో ప్రతిష్ఠించి ప్రతి సంవత్సరం శివరాత్రి రోజు పూజలు నిర్వహిస్తారు. ఇతర ఆలయాలు

గంగ మధ్యల ఉన్న శివాలయం దాని చుట్టూ ఉప 16 ఆలయాలుగా శ్రీహరిహరేశ్వరుడు, శ్రీమల్లీశ్వరుడు, శ్రీఅవిముక్తేశ్వరుడు, శ్రీఅఘోరేశ్వరుడు, శ్రీఅమరేశ్వరుడు, శ్రీఅమృతేశ్వరుడు, శ్రీగంగాధేశ్వరుడు, శ్రీఇష్టకామేశ్వరుడు, శ్రీముకేశ్వరుడు, శ్రీకాళహస్తీశ్వరుడు, శ్రీఏకాంబేశ్వరుడు, శ్రీమణికర్ణికేశ్వరుడు, శ్రీమహానందీశ్వరుడు, శ్రీఅమరావతీశ్వరుడు, శ్రీకాశీపతీశ్వరుడు, శ్రీమంగళ గౌరీశ్వరుడు ఆలయాలు పద రేకుల్లా ఉంటాయి. భక్తులు కోనేరును దాటి స్వామివారి దర్శనం చేసుకోవడం ఈ క్షేత్ర ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తోంది. ఇక్కడ పరమశివుడు రాజరాజేశ్వరుడిగా,అమ్మవారు రాజరాజేశ్వరి దేవిగా భక్తుల పూజలందుకుంటున్నారు. పూర్వంలో మాంకాల్ మహేశ్వరం పేరుతో ప్రసిద్ధి చెందిన ఈ ప్రాంతంలో మహా వీరుడు ఛత్రపతి శివాజీ కూడా విడిది చేసినట్లు చరిత్ర చెబుతోంది. ప్రతి సంవత్సరం మహాశివరాత్రి సందర్భంగా ఈ ఆలయంలో ప్రత్యేక పూజలు, ఉత్సవాలు



ఘనంగా నిర్వహించబడుతూ వేలాది మంది భక్తులను ఆకర్షిస్తున్నాయి. హైదరాబాద్ నగరానికి సుమారు 32 కిలోమీటర్ల దూరంలో మహేశ్వరం గ్రామంలో ఉన్న ఈ క్షేత్రాన్ని స్థానికులు “దక్షిణ కాశీ”గా భావిస్తూ అత్యంత పవిత్రమైన క్షేత్రంగా భావిస్తున్నారు. ఇక్కడ ముఖ్యంగా భక్తులు ఎలాంటి కోరికలు కోరిన తీరుస్తారని నమ్మకం అందుకే కోరి నా కోరికల తీర్చే కొంగు బంగారం శ్రీ శివగంగ రాజరాజేశ్వరి ఆలయంగా పేరుగాంచింది. ప్రతి శ్రీ శివగంగ రాజరాజేశ్వరి బ్రహ్మోత్సవాలకు భక్తులు లక్షల సంఖ్యలో వచ్చి స్వామి వారిని దర్శించుకుంటారు. తెలిపిన దేవాదాయ శాఖ , చైర్మన్ అల్లెకుమార్,

# సేవాలాల్ మహారాజ్ చూపిన అహింసా మార్గం సమాజానికి ఆదర్శం

## ఎమ్మెల్యే తొలకంటి ప్రకాష్ గౌడ్

**మైలర్ దేవ్ పల్లి, ఫిబ్రవరి 15 ( వార్త వేదిక సూర్య ) :**



అత్తాపూర్ సర్కిల్ పరిధిలో బాబుల్ రెడ్డి నగర్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. బాబుల్ రెడ్డి నగర్‌లో సంత్ సేవాలాల్ మహారాజ్ జయంతి ఉత్సవాలు అత్యంత వైభవంగా నిర్వహించారు. ఈ వేడుకలకు రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ ముఖ్య అతిథిగా హాజరై సేవాలాల్ మహారాజ్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమం లో బాబుల్ రెడ్డి నగర్ కాంగ్రెస్ మాజీ వార్డ్ మెంబర్ సోమ శ్రీనివాస్ గుప్తా, ప్రేమ్ గౌడ్ సంతోష్ గౌడ్. గోపాల్ నాయక్ హీరాలాల్ గోపాల్ కిషన్ నాయక్ కిషోర్ జగన్ మల్లేష్ సురేష్ కే ఎస్ రెడ్డి గట్టయ్య తది తరులు పాల్గొన్నారు.

# శ్రీ శివగంగ ఆలయంలో ప్రత్యేక పూజలునిర్వహించిన అందెల శ్రీరాములు

**మహేశ్వరం ఫిబ్రవరి 15 వార్త వేదిక సూర్య**

మహేశ్వరం మండల కేంద్రంలో మహాశివరాత్రి పర్వదినాన్ని,పురస్కరించుకొని ప్రసిద్ధిగాంచిన శ్రీ శివ గంగ రాజరాజేశ్వర స్వామి దేవాలయంలో రంగారెడ్డి జిల్లా స్థానిక సంస్థల ఎన్నికల కన్వీనర్, మహేశ్వరం నియోజకవర్గం బిజెపిఇంచార్జ్ అందెల శ్రీరాములు స్వామివారిని దర్శించుకుని అభిషేకాలు, అర్చనలు నిర్వహించి ప్రత్యేక పూజలు చేశారు, ఈ సందర్భంగా శ్రీరాములు మాట్లాడుతూ, మహాశివరాత్రి హిందువుల అత్యంత పవిత్రమైన పర్వదినమని, ఉపవాస దీక్షలు, జాగరణలు, శివనామస్మరణ ద్వారా భక్తులు పరమశివుని కృపకు పాత్రులవుతారని తెలిపారు. మహాదేవుని ఆశీస్సులతో రాష్ట్ర ప్రజలందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో జీవించాలని కోరుకున్నారు, ఈ






కార్యక్రమంలో జాతీయ కిసాన్ మోర్చా నాయకులు పాపయ్య గౌడ్, జిల్లా మాజీ ప్రధాన కార్యదర్శి మిద్దె సుదర్శన్ రెడ్డి, మహేశ్వరం అసెంబ్లీ కన్వీనర్ దేవేందర్ రెడ్డి, మండల అధ్యక్షులు యాదిష్, మాజీ ఎంపీటీసీ సభ్యులు సుదర్శన్ యాదవ్, మండల ప్రధాన కార్యదర్శి వనంపల్లి శ్రవణ్, మహేందర్, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, సర్పంచ్ లు, మాజీ కౌన్సిలర్లు, బడంగ్ పెట్ సర్కిల్ బిజెపి నాయకులు, ఆలయ కార్య నిర్వాణ అధికారి ఎల్. మురళి కృష్ణ, ఆలయ కమిటీ చైర్మన్ అల్లె కుమార్, దేవాదాయ ధర్మాదాయ శాఖ, వివిధ మోర్చాల నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సీఎం సలహాదారులు వేం నరేందర్ రెడ్డి ని కలిసిన సర్పంచ్ దేవేందర్ నాయక్



**మహేశ్వరం ఫిబ్రవరి 15 వార్త వేదిక సూర్య**

మహేశ్వరం గంగారం గ్రామపంచాయతీ పలకవర్గంతోమర్యాదపూర్వకంగా సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, అలాగే దోర్నాకల్ ఎమ్మెల్యే డిప్యూటీ స్పీకర్ డాక్టర్ రామచంద్రనాయక్ కి మర్యాదపూర్వంగా కలిసి శివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు, అలాగే గ్రామంలో కొన్ని పెండింగ్ ఇందిరమ్మ ఇండ్ల సమస్యలు తెలియజేశారు, సమస్యలు పరిష్కరించి, అతి తొందరలోనే పరిష్కరిస్తామని తెలియజేయడం జరిగింది, ఈ కార్యక్రమంలో గంగారం గ్రామ సర్పంచ్ దేవేందర్ నాయక్,వార్డ్ మెంబర్ ఎం మోహన్, ఎం రవి,ఎం భాస్కర్, ఎం శ్రీనివాస్, ఎం రమేష్, ఎం గణపతి, ఏం లాలు,ఎం నరేందర్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన సర్పంచ్ బీసు ధనలక్ష్మి

**ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 15(వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు మండల కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా గ్రామ సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ దంపతులు అభిషేకం చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో దేవాలయ చైర్మన్ గుండెగాని ఐలయ్య గౌడ్,బీజేపీ మండల అధ్యక్షులు గజరాజు కాశీనాథ్, బబ్బూరి శివలింగం గౌడ్,బిఎల్ నారాయణ గౌడ్ దంపతులు, ప్రతి కంఠం శంతాన్ రాజు దంపతులు, లోడి శంకర్ గౌడ్ దంపతులు, లోడీ పరశురాములు, సూర్య, గర్దాసు లింగయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.



## మహేశ్వరంలో శివయ్య దర్శించుకున్న కిచ్చెన్న గారి లక్ష్మారెడ్డి




**మహేశ్వరం ఫిబ్రవరి 15 వార్త వేదిక సూర్య**

మహేశ్వరం పట్టణంలో శ్రీ శివగంగా రాజరాజేశ్వరి ఆలయంలో మహాశివుడిని దర్శించుకున్నారు కాంగ్రెస్ ఇన్ఛార్జి కిచ్చెన్నగారి లక్ష్మారెడ్డి. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా రాజరాజేశ్వరుడికి అభిషేకాలు చేసి పూజక్రతువు నిర్వహించారు. పరమశివుడి ఆశీస్సులు అందరిపై ఉండాలని ఆకాంక్షించారు. మహేశ్వరం నియోజకవర్గం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది.యువతకు మంచి ఉద్యోగాలు రావాలని కోరుకున్నారు. రాజకీయాల్లోనూ బడుగు, బలహీన వర్గాలకు అవకాశాలు పెరగాలని బోళా శంకరుడిని వేడుకున్నారు, లక్ష్మారెడ్డి.అంతకు ముందు బాలాపూర్, సరూర్ నగర్, బడంగ్ పేట, మామిడిపల్లి, రావిర్యాల, మంకాల్, మహేశ్వరం, ఉప్పుగడ్డతండాల్లోని ఆలయాలను సందర్శించి.. మల్లికార్జున స్వామివారికి పూజలు చేశారు. వేదపండితులు, ఆలయ కమిటీ సభ్యులు..కిచ్చెన్నగారికి పూర్ణకుంభంతో స్వాగతం పలికి ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మహేశ్వరం నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీ సంఖ్యలో పాల్గొన్నాయి.



## శ్రీ శివ గంగ ఆలయంలో శివుడికి పాలాభిషేకం చేసిన ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డి

**మహేశ్వరం ఫిబ్రవరి 15 వార్త వేదిక సూర్య**

మహేశ్వరం నియోజకవర్గం కేంద్రంలోని సుప్రసిద్ధ శైవ క్షేత్రాలలో ఒకటైన మహేశ్వరం శ్రీశ్రీశ్రీ శివ గంగ రాజరాజేశ్వరి రాజరాజేశ్వర స్వామివారి దేవస్థానంలో పవిత్ర మహాశిరాత్రి పండుగ సందర్భంగా నిర్వహించిన ప్రత్యేక పూజా కార్యక్రమంలో తనయుడు యువనాయకులు పట్లోళ్ల కౌశిక్ రెడ్డి,తోకలిసి పాల్గొన్న డిప్యూటీ ఫ్లోర్ లీడర్ మాజీ మంత్రి మహేశ్వరం నియోజకవర్గం శాసనసభ్యురాలు సబితా ఇంద్రారెడ్డి, మాట్లాడుతూ మహేశ్వరం నియోజకవర్గం ప్రజలందరికీ హృదయపూర్వక మహా శివరాత్రి శుభాకాంక్షలు ఆ పరమ శివుని కటాక్షంతో ప్రతి ఇంటిలో ఆనందం, ఆరోగ్యం, ఐశ్వర్యం నిండాలని కోరుకుంటున్నానని అన్నారు, ఈ పవిత్ర దినాన్ని భక్తి,నియమ నిష్టలతో జరుపుకొని శివుని ఆశీస్సులు పొందాలని అన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు భక్తులు తదితరులు పాల్గొన్నారు,



## మోత్కూరులో మహా శివరాత్రి వేడుకలు భక్తుల రద్దీ.

### పెద్దమ్మ ఆలయంలో విభూతి భస్మంతో శివలింగం అలంకరణ

**మోత్కూరు, ఫిబ్రవరి 15 ,( వార్త వేదిక సూర్య)**



మోత్కూరు మున్సిపల్ కేంద్రంలోని శ్రీ రామలింగేశ్వర ఆలయం, పెద్దమ్మ ఆలయం, ఆంజనేయ స్వామి ఆలయంతో పాటు మండలంలోని అన్ని గ్రామాలలో ఆయా శైవ క్షేత్రాలల్లో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఆదివారం వేకువజాము నుండే భక్తులు పెద్దఎత్తున శివయ్య దర్శనం కోసం శివ భక్తులు బారులు తీరుతున్నారు. ఆయా ఆలయాల్లో శివ లింగాలను పురోహితులు విభూతి భస్మంతో భక్తుల దర్శనార్థం అందంగా అలంకరించారు. దీంతో ఆయా ఆలయాలు ఓం శివనామ స్మరణతో మారుమ్రోగుతున్నాయి. ఈ సందర్భంగా భక్తులు స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకం, అర్చనలు నిర్వహిస్తూ కొబ్బరి కాయలు కొట్టి తమ మొక్కులు తీర్చుకుంటున్నారు. ఉపవాస దీక్షలు పాటిస్తూ శివయ్య పై తమ భక్తిశ్రద్ధలను చాటుకున్నారు.

## నాడు వార్డు మెంబర్ గా, ఎంపీటీసీగా,

### నేడు కౌన్సిలర్ గా ముచ్చటగా మూడోసారి 16న బాధ్యతలు స్వీకరించనున్న ప్రమీల.

మోత్కూరు : , మోత్కూరు మున్సిపాలిటీలో ఎస్సి (మాల) సామాజిక వర్గానికి చెందిన కురిమిళ్ళ ప్రమీల,రాములు రాజకీయ ప్రస్థానం ఇలా ప్రారంభం అయ్యింది. వార్డు మెంబర్ స్థాయి నుండి అంచెలంచెలుగా ఎదుగుతూ ప్రస్తుతం కౌన్సిలర్ గా గెలుపొందారు.ప్రమీల ఎస్సి సామాజిక వర్గంలో పుట్టినప్పటికీ ఆ రోజుల్లోనే 10 వ తరగతి వరకు చదువుకుంది. స్వగ్రామము వలిగొండ మండలం అర్రూరు. కాగా ప్రమీల రాములు దంపతులకు ఒక్క కొడుకు,ఇద్దరు కుమార్తెలు. ముగ్గురికి వివాహాలు చేశారు.నిరుపేద కుటుంబానికి చెందిన వారు తమకున్న వ్యవసాయ పొలంలో ఇప్పటికీ వరి పంట సాగు చేస్తూనేడ3 దశాబ్దాల కు పైగా అంబేద్కర్ చౌరస్తా లోని భువనగిరి రోడ్ లో కేవలం ఒక డబ్బా కొట్టు రోడ్డు పక్కన పెట్టుకొని చికెన్ సెంటర్ నిర్వహిస్తూ ప్రజలందరితో సౌమ్యులుగా ఉంటున్నారు. టి డి పి పార్టీ లో కొనసాగిన వీరికి పంచాయతీ వార్డు మెంబర్ అవకాశం రావడంతో టి డి పి తరపున పోటీ చేసి గెలుపొందారు.తదనంతరం కాంగ్రెస్ పార్టీలో కొనసాగగాడఎంపీటీసీ ఎన్నికల్లో పార్టీ టిక్కెట్ ఇవ్వకపోవడంతో స్వతంత్ర అభ్యర్థిగా పోటీ చేసిన ప్రమీల ,రాములు ఎంపీటీసీ గా భారీ మెజార్టీతో గెలిచారు.అనంతరం కాంగ్రెస్ పార్టీని వీడి బి ఆర్ ఎస్ లో చేరారు. 2020 మోత్కూరు మున్సిపల్ ఎన్నికల లో బి ఆర్ ఎస్ పార్టీ 2 వ వార్డులో తనకు పార్టీ టిక్కెట్ ఇవ్వకపోవడంతో బి ఆర్ ఎస్ రెబల్ గా పోటీ చేయగా ఓడి పోయారు. తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరి ఎమ్మెల్యే, ఎంపీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ గెలుపుకు తమ శక్తి మేరకు కృషి చేశారు.ప్రస్తుతం కాంగ్రెస్ హయాంలో 2 వ వార్డు నుండి పార్టీ టిక్కెట్ ఇవ్వడంతో సమీప బి ఆర్ ఎస్ అభ్యర్థి మద్రి మరియమ్మ పై 207 ఓట్ల మెజార్టీ తో గెలుపొందారు. కౌన్సిలర్ ఎన్నికైన ప్రమీల ఈ నెల 16( సోమవారం) న మున్సిపల్ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించనున్నారు.



## బొమ్మగాని ధర్మ బిక్షం సేవలు చిరస్మరణీయం.

**మోత్కూరు; ఫిబ్రవరి 15 (వార్తా వేదిక సూర్య )**

పేదల ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన మాజీ పార్లమెంట్ సభ్యులు బడుగు,బలహీన వర్గాల ఆశాజ్యోతి బొమ్మగాని ధర్మభిక్షం గౌడ్ సేవలు చిరస్మరణీయమని గీత పనివారాల సంఘం జిల్లా అధ్యక్షులు చాపల అంజయ్య అన్నారు. ఆదివారం నాడు ధర్మ బిక్షం గౌడ్ 104వ,జయంతి సందర్భంగా గీత పనివారల సంఘం మండల కమిటి ఆధ్వర్యంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా అంజయ్య మాట్లాడుతూ పేద ప్రజల కోసం శీత కార్మికుల హక్కుల కోసం ధర్మ బిక్షం అనేక పోరాటం నిర్వహించారని పేర్కొన్నారు.. పేద ప్రజల కోసం నిరంతరం కృషి చేసిన ధర్మ బిక్షం ఆశయ సాధనకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గీత పనివారాల సంఘం మండల అధ్యక్షులు బత్తిని శ్రీనివాస్ గౌడ్, గీత సొసైటీ అధ్యక్షులు బీసు సత్తయ్య గౌడ్, సిపిఐ పట్టణ కార్యదర్శి బోయిని ఉప్పలయ్య, వివిధ సంఘాల నాయకులు బైరు లింగయ్య, ఎడ్ల పురుషోత్తం



గంగాదేవి చంద్రయ్య, గొలుసుల యాదగిరి, తాడూరి లక్ష్మీ నర్సయ్య,ఎడ్ల రాము నిలిగొండ నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

## కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలి.

**మోత్కూరు; ఫిబ్రవరి 15 (వార్తా వేదిక సూర్య )**



కోదాడ పట్టణానికి చెందిన మాదిగ యువకుడు కర్ల రాజేష్ లాకప్ డెత్ కు కారకులైన పోలీసులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ మండల అధ్యక్షులు జిట్ట గౌతమ్ ఆదివారం నాడు ఒక ప్రకటనలో రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఈ లాకఫ్ డెత్ జరిగి రెండు నెలల దాటిన ప్రభుత్వం స్పందించకపోవడం శోచనీయమన్నారు.. రాజేష్ మృతికి కారకులైన పోలీసులపై చర్యలు తీసుకోవడంలో రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి నిరసనగా ఈ నెల 28న సూర్యాపేట జిల్లా కేంద్రంలో మాదిగ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో ధర్నా ను నిర్వహిస్తున్నట్లు,అనంతరం జరిగే బహిరంగ సభకు విజయవంతం చేయాలని కోరారు.

## ఎమ్మెల్యే సామేల్ సమక్షంలో చేరిన స్వతంత్ర అభ్యర్థి అనురాధ.

**మోత్కూరు : ఫిబ్రవరి 15( వార్తా వేదిక సూర్య)**

మోత్కూరు మున్సిపల్ పరిధిలోని 5వ వార్డు కౌన్సిలర్ గా స్వతంత్ర అభ్యర్థిగా గెలిచిన మొగుల అనురాధ ఆదివారం నాడు హైదరాబాద్ లోని ఎమ్మెల్యే మందుల సామేల్ నివాసంలో ఆయన సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలను ఆకర్షితులై చేరినట్లు తెలిపారు.ఆమె తో పాటు అదే గ్రామానికి చెందిన చుక్క వెంకన్న కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు చింతల రాజిరెడ్డి ,సందీప్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# మోత్కూరు మున్సిపల్ చైర్మెన్ గా గడ్డం స్వప్న-సోమ.నర్సయ్య.

- వైస్ చైర్మన్ గా పల్లెర్ల వెంకన్న.
- గెలుపొందిన కౌన్సిలర్లు నేడు ప్రమాణ స్వీకారం.
- అనంతరం చైర్మెన్,, వైస్ చైర్మన్ ఎన్నిక.
- కాంగ్రెస్ పార్టీలో చేరిన 5వ, వార్డు స్వతంత్ర కౌన్సిలర్ అనురాధ.



**మోత్కూరు: ఫిబ్రవరి 15 ( వార్తా వేదిక సూర్య ),**

మోత్కూరు మున్సిపల్ చైర్మెన్ గా 6వ వార్డు కౌన్సిలర్ గడ్డం స్వప్న, వైస్ చైర్మన్ గా 1వ వార్డు కౌన్సిలర్ పల్లెర్ల వెంకన్న గుప్తా ఖరారైనట్టు విశ్వసనీయ సమాచారం. 5వ వార్డు నుంచి స్వతంత్ర అభ్యర్థిగా గెలుపొందిన మొగుళ్ల అనురాధ కాంగ్రెస్ లో చేరారు. మోత్కూరు మున్సిపల్ ఎన్నికల్లో 12 వార్డులకు గాను కాంగ్రెస్ 8, బీఆర్ఎస్ 3, ఒక వార్డు లో స్వతంత్ర అభ్యర్థి గెలుపొందారు. కాంగ్రెస్ గెలిచిన 1, 2, 6, 7, 8, 9, 11, 12వ వార్డుల కౌన్సిలర్లు క్యాంపులో ఉన్నారు. చైర్మన్ పదవి ఎస్సి మహిళకు రిజర్వ్ కావడంతో ఎస్సి స్థానం 6వ వార్డు నుంచి గెలిచిన గడ్డం స్వప్న సోమనర్సయ్య, జనరల్ స్థానం నుంచి గెలిచిన మెంట రమణ నగేష్ తీవ్రంగా పోటీ పడ్డారు. వైస్ చైర్మన్ కోసం 1వ వార్డు నుంచి గెలిచిన పల్లెర్ల వెంకన్న, గుప్తా 9వ వార్డు నుంచి గెలిచిన బీసు శ్రీకాంత్ తీవ్రంగా పోటీ పడ్డారు. చైర్మన్ ఎంపిక విషయంలో ఎమ్మెల్యే సామేల్ గడ్డం స్వప్నకే ఇవ్వాలని పట్టుబట్టి కూర్చునట్టు తెలిసింది. ఎంపీ చామల అనుచరుడైన 9వ వార్డు కౌన్సిలర్ బీసు శ్రీకాంత్ కు వైస్ చైర్మన్ ఇవ్వాలని ఎంపీ వర్గం కోరగా..ఇస్తే పల్లెర్ల వెంకన్నకు ఇవ్వాలని, లేని పక్షంలో కారుపోతుల వెంకన్నకు ఇవ్వాలని చర్చించినట్టు తెలిసింది. సామాజిక సమీకరణాలల్లో ఎస్సి, బీసీ సామాజికం లో చైర్మన్, వైస్ చైర్మన్ ఎంపిక చేస్తే బాగుంటుందని, వచ్చే మార్కెట్ చైర్మన్ పదవులల్లో కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు పైళ్ల సోమిరెడ్డికి మోత్కూర్ మార్కెట్ చైర్మన్ ఇస్తే సామాజిక సమీకరణాలు సరి సరిగా అవుతాయని ఎంపీ ప్రతిపాదన పెట్టినట్టు సమాచారం. ఒకానొక దశలో ఎవరూ పట్టు విడువక పోవడం, ఎవరి ప్రయత్నాలల్లో వారు ఉండటంతో చైర్మన్, వైస్ చైర్మన్ లను మీరే నిర్ణయించండి.. అని కౌన్సిలర్లే చీటీలపై పేర్లు రాసి సూచించాలని చెప్పినట్టు తెలిసింది. చర్చలు.. బుజ్జగింపులతో ఎట్టకేలకు చైర్మన్ గా గడ్డం స్వప్నసోమనర్సయ్య, వైస్ చైర్మన్ గా పల్లెర్ల వెంకన్న గుప్తా లను ఖరారు చేసినట్టు సమాచారం. ఇప్పటికే మున్సిపల్ కమీషనర్ గెలుపొందిన కౌన్సిలర్లకు ప్రమాణ స్వీకారంతో పాటు చైర్మన్, వైస్ చైర్మన్ ఎన్నిక కోసం ఫామ్-2 పత్రాలు అందజేశారు. సోమవారం మోత్కూరు మున్సిపల్ కార్యాలయంలో కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం కోసం అధికారులు ఏర్పాట్లు చేస్తున్నారు. తొలుత కౌన్సిలర్ల ప్రమాణ స్వీకారం చేసిన అనంతరం చైర్మన్, వైస్ చైర్మన్లను కౌన్సిలర్లు ఎన్నుకుంటారు. 5వ వార్డ్ కౌన్సిలర్ అనురాధ చేరికతో కాంగ్రెస్ కౌన్సిలర్ల సంఖ్య 9కి చేరింది.

# సదర్శాపురం లో శివాలయానికి రంగులు వేయించిన సర్పంచ్.

**మోత్కూరు : ఫిబ్రవరి 15 (వార్త వేదిక సూర్య )**



మండలంలోని సధర్మపురం గ్రామంలో ఉన్న శివాలయానికి ఆదివారం నాడు మహాశివరాత్రి పురస్కరించుకొని ఆ గ్రామ సర్పంచ్ మునుకుంట్ల నీలకంఠం గౌడ్ తన సొంత ఖర్చులతో రంగులు వేయించారు. ఈ శివాలయానికి భక్తులు,ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు.

# ఘనంగా కామ్రేడ్ ధర్మభిక్షం గౌడ్ జయంతి వేడుకలు

**ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 15**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం మాజీ పార్లమెంట్ సభ్యులు, కామ్రేడ్ బొమ్మగాని ధర్మబిక్షం గౌడ్ 104 వ జయంతి సందర్భంగా మండల కేంద్రంలోని మెయిన్ రోడ్డు వద్ద ఆయన విగ్రహానికి సర్పంచ్ బీసు ధనలక్ష్మి చందర్ గౌడ్ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ..కామ్రేడ్ ధర్మ బిక్షం తెలంగాణలోని పేద ప్రజల కోసం,గీత కార్మికులకు హక్కుల కోసం నిరంతరం పోరాడిన వ్యక్తి అని ఆయన చేసిన సేవలను కొనియాడారు ఈ కార్యక్రమంలో గౌడ సంఘం రాష్ట్ర నాయకులు బీసు చందర్ గౌడ్, గనగాని మల్లేష్ గౌడ్, గుండెగాని ఐలయ్య, నాతి రాజు, రంగ సత్యనారాయణ, లోడి శ్రీను పొన్నగాని జహంగీర్,బొడిగె వెంకన్న,పోతగాని మల్లేష్,రంగ స్వామి, పంజాల కృష్ణమూర్తి, శిగ శ్రీను,మాధ సత్తయ్య,రంగ వెంకన్న,బూడిద రాజు, నర్సయ్య, లోడి రవి, పరకాల వెంకటయ్య, చెరుకు శీను, బబ్బురి శివలింగం, రంగ శ్రీను,చెరుకు విష్ణు, బూడిద శేఖర్,రాగటి మచ్చగిరి, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.



# నల్లగొండ లో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించిన జిల్లా కలెక్టర్



**నల్లగొండ , ఫిబ్రవరి 15 (వార్తా వేదిక సూర్య )**

గ్రామీణ ప్రాంతంలోని క్రీడా ప్రతిభను గుర్తించి వెలికి తీయాల్సిన అవసరం ఉందని జిల్లా కలెక్టర్ బి.చంద్ర శేఖర్ అన్నారు. ఆదివారం ఆయన నల్లగొండ జిల్లా కేంద్రంలోని మేకల అభినవ్ స్టేడియంలో సీఎం కప్ క్రీడా పోటీలను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ.. గ్రామీణ స్థాయి నుంచే లరీదాకారుల ప్రతిభను గుర్తించి మండల, జిల్లా, రాష్ట్ర స్థాయి నుంచి ఇంటర్నేషనల్ స్థాయి వరకు తీసుకెళ్లాల్సిన అవసరం ఉందని అన్నారు. గ్రామాల్లో ఎంతో ప్రతిభ ఉన్నప్పటికీ సరైన వేదికలేమి కారణంగా క్రీడాకారులు ముందుకు రాలేకపోతున్నారని, సీఎం కప్ వంటి కార్యక్రమాలు ఆ ప్రతిభకు మెరుగైన అవకాశాలు కల్పిస్తాయని అన్నారు.

ప్రతి క్రీడాకారుడు క్రమశిక్షణ, పట్టుదలతో సాధన చేస్తే జాతీయ, అంతర్జాతీయ వేదికలపై జిల్లా పేరు ప్రఖ్యాతులు తీసుకురావచ్చు. ప్రభుత్వం క్రీడాకారులకు అవసరమైన మౌలిక సదుపాయాలు, శిక్షణ, ప్రోత్సాహకాలు అందించేందుకు కట్టుబడి ఉందని అన్నారు.

ఈ క్రీడా పోటీల ద్వారా యువతలో జట్టు భావన, నాయకత్వ లక్షణాలు, ఆరోగ్యకరమైన జీవన శైలి పెంపొందుతాయని కలెక్టర్ వివరించారు. విజేతలు రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించి మరింత ఉన్నత స్థాయికి చేరాలని. నల్గొండ జిల్లాకు రాష్ట్రస్థాయిలో మెడల్ తీసుకురావాలని ఆకాంక్షించారు.

**వివిధ కోచ్ లు సెక్రటరీలతో మాట్లాడిన కలెక్టర్**

విద్యార్థులకు మెరుగైన క్రీడశిక్షణ కోసం అన్ని సదుపాయాలు కల్పిస్తామన్నారు. సీఎం క్రీడా కప్ పోటీలలో భాగంగా హాకీ, బేస్ బాల్, తైక్వాండో, సైకిలింగ్, క్యారం, షూటింగ్, సీలింగ్, రోయింగ్, సెన్సింగ్ వంటి పోటీలను నిర్వహిస్తున్నారు. ఈ కార్యక్రమంలో

జిల్లా యువజన క్రీడల అభివృద్ధి అధికారి అక్బర్ అలీ, నల్గొండ తహసిల్దార్ పరుశురాం, క్రీడల కోచ్ లు, క్రీడాకారులు తల్లిదండ్రులు పాల్గొన్నారు

# ఘనంగా గాయత్రి యజ్ఞం

## ప్రతి ఒక్కరు సత్ప్రవర్తన కలిగి ఉండాలి..వింజమూరి చంద్రమౌళి

**దేవరకొండ, ఫిబ్రవరి 15 ( వార్త వేదిక సూర్య ):**

గాయత్రీ పరివార్ కొండమల్లేపల్లి ఆధ్వర్యంలో ప్రజ్ఞాపీట్ కొండమల్లేపల్లి, దోనియాల గ్రామంలో ఆదివారం మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఘనంగా గాయత్రీ యజ్ఞాన్ని నిర్వహించారు. గాయత్రీ ప్రజ్ఞాపిట్లో ఒక కుండీ ధోనియాల గ్రామంలో ఐదు కుండీల యజ్ఞాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా నిర్వాహకులు వింజమూరు చంద్రమౌళి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు సత్ప్రవర్తనను కలిగి ఉండాలని అన్నారు.ఇతరులు మనపై ఎలా ప్రవర్తించాలి అనుకుంటామో మనం కూడా ఇతరులపై అలానే ప్రవర్తించాలి అన్నారు. తల్లిదండ్రులను దైవంగా భావించి చక్కగా చూసుకోవాలన్నారు. ప్రతిరోజు తల్లిదండ్రులకు నమస్కారాలు చేసుకోవాలన్నారు. ఈశ్వరుడు సర్వవ్యాపకుడని అన్నారు.ఈర్ష,ద్వేషం, అసూయ, అహంకారాలను వదిలివేయాలన్నారు. లోకా సమస్త సుఖినోభవంతు అని హిందూ ధర్మం చెప్తుందన్నారు. ప్రతి ఒక్కరూ దాన గుణాన్ని కలిగి ఉండాలని సూచించారు. తమ సంపాదనలో కొంత భాగాన్ని దానం చేయాలన్నారు. గాయత్రీ మహా యజ్ఞంలో పాల్గొన్న భక్తులకు తీర్థ ప్రసాదాలు పంచిపెట్టారు. ఈ కార్యక్రమంలో వింజమూరు సత్యనారాయణ, దాచేపల్లి వెంకటేశ్వర్లు, నూతన గంటి జగన్, మారం వెంకటేశ్వర్లు, నేలటి వెంకటేశ్వర్లు, ఏరుకొండ రాము, శంకర్ తదితరులు పాల్గొన్నారు





# దాసరి వెంకటయ్య మృతి బాధాకరం

## -నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్



**దేవరకొండ ఫిబ్రవరి 15, ( వార్త వేదిక సూర్య):-**

చింతపల్లి మండలం నెల్వాలపల్లి గ్రామానికి చెందిన దాసరి వెంకటయ్య అకాల మృతి బాధాకరమని నల్లగొండ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు.ఆదివారం నెల్వాలపల్లి గ్రామంలో దాసరి వెంకటయ్య మృతదేహానికి పూల మాల వేసి నివాళులు అర్పించారు.అనంతరం కుటుంబ సభ్యులను పరామర్శించారు.ఆయన వెంట చింతపల్లి మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు దొంతం చంద్రశేఖర్ రెడ్డి, చింతపల్లి మండల సర్పంచ్ల పోరం మాజీ అధ్యక్షులు,నెల్వాలపల్లి మాజీ సర్పంచ్ గున్రెడ్డి శ్రీనివాస్ రెడ్డి, చింతపల్లి మండల బిఆర్ఎస్ రైతు విభాగం అధ్యక్షులు మర్రు రామారావు,దేన్యతండ గ్రామ సర్పంచ్ రమావత్ కొండల్ నాయక్,నెల్వాలపల్లి గ్రామ మాజీ ఉప సర్పంచ్ పొలగోని శారద వినోద్ గౌడ్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కడారి మల్లయ్య,సిమర్ల శ్రీను యాదవ్,యం.డి.ఖాలేద్,రమావత్ మాంత్య నాయక్,రెడ్డి పరమేష్,ఉడుత శంకరయ్య,బిఆర్ఎస్ పార్టీ నాయకులు కార్యకర్తలు తదితరులున్నారు



# శివయ్య కు ప్రత్యేక పూజలు నిర్వహించిన నాయిని దంపతులు

**ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 15 (వార్త వేదిక సూర్య):**



యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు (ఎం) మండలం పల్లెర్ల గ్రామంలోలని శివరాత్రి పర్వదిన సందర్భంగా కాకతీయుల కాలంలో సుమారు 500 సంవత్సరాల క్రితం వెలిసిన పురాతన శివాలయంలో గ్రామ తాజా మాజీ సర్పంచ్ నాయిని నర్సింహారెడ్డి దంపతులు శ్రీ భ్రమరాంబ మల్లికార్జున లను దర్శనం చేసుకుని,ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ.. గ్రామ ప్రజలందరికీ శివరాత్రి శు భాకాంక్షలు తెలిపి,గ్రామం సుఖసంతోషాలతో ఉండాలని, శుభం జరగాలని కోరారు.

# బైక్ అదుపుతప్పి వ్యక్తి మృతి...మరొకరికి తీవ్ర గాయాలు !

**ఆత్మకూరు (ఎం), ఫిబ్రవరి 15 (వార్త వేదిక సూర్య):**

యాదాద్రి భువనగిరి జిల్లా ఆత్మకూరు(ఎం) మండలం రాయిపల్లి గ్రామ మూల మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్ల పొదలలోకి దూసుకుపోయింది. దీంతో ఒక వ్యక్తి అక్కడికి అక్కడే మృతి చెందగా.. మరో వ్యక్తి కి తీవ్ర గాయాలయ్యాయి. వివరాల ప్రకారం... మోత్కూరు నుండి ద్విచక్ర వాహనంపై ఇద్దరు వ్యక్తులు ఆదివారం సాయంత్రం హైదరాబాద్ వైపు వెళ్తుండగా.. మండలంలోని రాయిపల్లి మూల మలుపు వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి చెట్ల పొదలలోకి దూసుకుపోవడంతో ప్రమాదం జరిగింది. పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.





# వద్దిపట్ల. అజ్మపురం గ్రామ పంచాయతీ పరిధిలో కొలువైన మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో పూజ కార్యక్రమం నిర్వహించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్

దేవరకొండ ఫిబ్రవరి 15, ( వార్త వేదిక సూర్య):-

దేవరకొండ నియోజకవర్గ పరిధిలో వద్దిపట్ల అజ్మపురం కొలువైన మహా శివరాత్రి సందర్భంగా శివాలయంలో ప్రత్యేక పూజ కార్యక్రమం నిర్వహించిన బి ఆర్ ఎస్ దేవరకొండ నియోజకవర్గ నాయకులు వడ్త్య రమేష్ ఈ కార్యక్రమంలో బి ఆర్ ఎస్ పార్టీ నాయకులు అజ్మపురం మాజీ సర్పంచ్ రామకృష్ణ. వద్దిపట్ల సర్పంచ్ శ్రీను మాజీ సర్పంచ్ వెంకటేశ్వర్లు. మాజీ ఎంపీటీసీ వెంకటయ్య వద్దిపట్ల మాజీ సర్పంచ్ అమృ నాయక్. బి ఆర్ ఎస్ మల్లపురం గ్రామ శాఖ అధ్యకులు మురళి.అజ్మపురం గ్రామ శాఖ అధ్యకులు గోవర్ధన్. యాదవ సంఘం అధ్యక్షుడు పంగ కృష్ణయ్య వార్డు సభ్యులు రమేష్ లక్ష్మయ్య. లక్ష్మయ్య. యాదయ్య ముత్యాలు. వెంకన్న సైదులు దేవాలయ కమిటీ అధ్యక్షుడు పెరికేటి రామకృష్ణ చారి పంగ గిరి వార్డు సభ్యులు రాంబాబు నక్కల్ పెంట తండ మాజీ ఉప సర్పంచ్ జబ్బర్ కేతవత్ అంతిలాల్ తదితరులు పాల్గొన్నారు



# ప్రతి ఒక్కరూ శ్రీరామలింగేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి

**-బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

దేవరకొండ ఫిబ్రవరి 15, ( వార్త వేదిక సూర్య ):-

ప్రతి ఒక్కరూ శ్రీ శ్రీరామలింగేశ్వర స్వామి అనుగ్రహం పొందాలి అని బిఆర్ఎస్ పార్టీ నల్గొండ జిల్లా అధ్యక్షులు,దేవరకొండ మాజీ శాసనసభ్యులు రమావత్ రవీంద్ర కుమార్ అన్నారు. ఆదివారం గుడిపల్లి మండల కేంద్రంలో శ్రీ రామలింగేశ్వర స్వామి జాతర ఈసందర్భంగా దేవరకొండ మాజీ శాసనసభ్యులు మరియు నల్గొండ జిల్లా బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు రవీంద్ర కుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దైవ చింతనతో మానసిక ప్రశాంత లభిస్తుందని ఆయన అన్నారు.ప్రతి ఒక్కరూ ఆధ్యాత్మిక చింతన కలిగి ఉండాలి అని ఆయన అన్నారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు వెల్లుగూరి వల్లపు రెడ్డి,గ్రామ సర్పంచ్ కూన్ రెడ్డి రాజశేఖర్ రెడ్డి, రాజేందర్ రెడ్డి,మునగాల అంజి రెడ్డి,అర్వపల్లి నర్సింహ, తోటకూరి పరమేష్,ఎర్ర యాదగిరి,ఆలయ కమిటీ చైర్మన్ వెంకట్ రెడ్డి,తదితరులు పాల్గొన్నారు





# అంగరంగ వైభవంగా శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి కళ్యాణోత్సవం

నాంపల్లి ఫిబ్రవరి 15(వార్త వేదిక సూర్య)

నల్గొండ జిల్లా నాంపల్లి మండలం స్వాములవారి లింగోటం గ్రామంలో స్థానిక గ్రామ దేవాలయంలో శ్రీ భవాని రామలింగేశ్వర స్వామి వారి కళ్యాణ మహోత్సవం అత్యంత వైభవంగా, భక్తిశ్రద్ధల నడుమ నిర్వహించబడింది. ఈ వేడుకలో చింతపల్లి మాజీ జెడ్పిటిసి కంకణాల వెంకటరెడ్డి,మాజీ ఎంపీపీ ఏడుదొడ్ల శ్వేత రవీందర్ రెడ్డి, విజిత ప్రభాకర్ రెడ్డి దంపతులు, గ్రామ పాలక వర్గం మరియు గ్రామ పెద్దలు విశేషంగా పాల్గొన్నారు.

**వైభవంగా కళ్యాణ వేడుక**

స్వామి వారి కళ్యాణాన్ని పురస్కరించుకుని ఆలయాన్ని సర్వాంగ సుందరంగా తీర్చిదిద్దారు. అర్చకుల వేద



మంత్రోచ్చారణల మధ్య లింగోద్భవ కాలంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. గ్రామ ప్రజలు పెద్ద ఎత్తున తరలివచ్చి స్వామి వారిని దర్శించుకుని మొక్కులు తీర్చుకున్నారు. కళ్యాణ ఉత్సవాల సందర్భంగా ఈ నెల 16వ తేదీ సోమవారం సాయంత్రం 4:00 గంటలకు ఆలయ ప్రాంగణంలో భారీ అన్నదాన కార్యక్రమం నిర్వహించబడుతుందని నిర్వాహకులు తెలిపారు. భక్తులందరూ అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారి ప్రసాదాన్ని స్వీకరించి, కృపకు పాత్రులు కావాలని వారు కోరారు

# తెలుగు రాష్ట్రాల్లో మహాశివరాత్రి ఉత్సాహం

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (వార్త వేదిక సూర్య):

మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లోని శైవక్షేత్రాలు 'ఓం నమః శివాయ' నామస్మరణతో మార్మోగుతున్నాయి. ఆదివారం తెల్లవారుజాము నుంచే ఆలయాలకు భక్తులు పోటెత్తడంతో ఆధ్యాత్మిక వాతావరణం వెల్లివిరిసింది. శ్రీశైలం, వేములవాడ, కాళేశ్వరం, కోటిపల్లి వంటి ప్రసిద్ధ పుణ్యక్షేత్రాలు భక్తులతో కిటకిటలాడుతున్నాయి. పవిత్ర నదుల్లో స్నానాలు ఆచరించిన భక్తులు శివనామ స్మరణ చేస్తూ స్వామివారికి ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహిస్తున్నారు. తెలంగాణలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన వేములవాడ రాజరాజేశ్వర స్వామి ఆలయంలో భక్తుల సందడి నెలకొంది.




తెలంగాణ, ఆంధ్రప్రదేశ్‌తో పాటు మహారాష్ట్ర, ఛత్తీస్‌గఢ్ నుంచి కూడా భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చారు. శ్రీశైలం భ్రమరాంబికా మల్లికార్జున స్వామి ఆలయం, కాళేశ్వరంలోని ముక్తేశ్వర స్వామి ఆలయం, కీసర, వరంగల్ ప్రాంతాల చారిత్రక శివాలయాలు భక్తజన సంద్రంగా మారాయి. 'హర హర మహాదేవ', 'శంభో శంకర' అంటూ జయజయధ్వానాలతో ఆలయ ప్రాంగణాలు దద్దరిల్లుతున్నాయి. మహాశివరాత్రి సందర్భంగా రుద్రాభిషేకాలు, బిల్వార్చనలు, మహాన్యాస పూర్వక ఏకాదశ రుద్రాభిషేకాలు వైభవంగా జరుగు తున్నాయి. రాత్రివేళ శివపార్వతుల కల్యాణ మహోత్సవాలు, జాగరణ కార్యక్రమాల కోసం ఆలయ అధికారులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. భక్తుల రద్దీని దృష్టిలో ఉంచుకుని రవాణా సంస్థలు ప్రత్యేక బస్సు సర్వీసులు నడుపుతున్నాయి. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట భద్రతా చర్యలు చేపట్టారు. భక్తులకు తాగునీరు, మజ్జిగ వంటి సౌకర్యాలు కల్పించారు. ఈ పవిత్ర దినాన ఉపవాసం ఉండి, రాత్రంతా జాగరణ చేస్తే సకల పాపాలు తొలగి పుణ్యఫలం లభిస్తుందనే విశ్వాసంతో భక్తులు ఆచారాలను నిర్వహిస్తున్నారు. మహాశివరాత్రి వేడుకలు తెలుగు రాష్ట్రాల్లో భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి.

# తెలంగాణ భవన్‌లో ఘనంగా సంత్ సేవాలాల్ జయంతి

**- బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయంలో వేడుకలు.**
**- పాల్గొన్న బంజారా నేతలు.**

హైదరాబాద్, ఫిబ్రవరి 15 (వార్త వేదిక సూర్య ):

గిరిజనుల ఆరాధ్య దైవం సంత్ సేవాలాల్ మహారాజ్ 287వ జయంతి వేడుకలు బీఆర్ఎస్ కేంద్ర కార్యాలయం తెలంగాణ భవన్‌లో ఘనంగా నిర్వహించారు. బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు ముఖ్య అతిథిగా హాజరై సేవాలాల్ చిత్రపటానికి పూలమాలలు అర్పించారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ బంజారా నేతలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. బంజారా మహిళల సాంప్రదాయ నృత్యాలు, డప్పు చప్పుళ్లతో తెలంగాణ భవన్ సందడి చేసింది. బంజారా పూజారులు నిర్వహించిన ప్రత్యేక కార్యక్రమం భోగ్ బండార్‌లో నేతలు పాల్గొని సమాజ శ్రేయస్సు కోసం ప్రార్థనలు చేశారు. మాజీ మంత్రులు సత్యవతి, వి శ్రీనివాస్ గౌడ్, ఎమ్మెల్యే అనిల్ జాధవ్, ఖానాపూర్ నియోజకవర్గ ఇంచార్జి జాన్సన్ తదితరులు హాజరయ్యారు. పలువురు మాజీ సంస్థల చైర్మన్లు, పార్టీ కార్యకర్తలు కూడా వేడుకల్లో పాల్గొని సేవాలాల్ ఆశయాలను స్మరించారు. సేవ, సత్యం, సమానత్వం అనే విలువలను సేవాలాల్ బోధించారని నేతలు పేర్కొన్నారు. సంత్ సేవాలాల్ మార్గదర్శకత్వంలో బంజారా సమాజ అభివృద్ధి కొనసాగాలని, ఐక్యతతో ముందుకు సాగాలని నేతలు పిలుపునిచ్చారు. జయంతి వేడుకలు భక్తి శ్రద్ధలతో ముగిశాయి.



# మహాశివరాత్రి సందర్భంగా వైరాలో శ్రీ రామలింగేశ్వర స్వామి దర్శనం

**- సతీసమేతంగా పూజల్లో పాల్గొన్న ఉప ముఖ్యమంత్రి**
**- సుభిక్ష తెలంగాణ కోసం పరమశివుడికి ప్రార్థనలు**
**- భక్తుల కోసం రాష్ట్రవ్యాప్తంగా ప్రత్యేక ఏర్పాట్లు**

ఖమ్మం, ఫిబ్రవరి 15 (వార్త వేదిక సూర్య ):

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని ఖమ్మం జిల్లా వైరా మండలం స్నానాల లక్ష్మీపురం గ్రామంలోని శ్రీ రామలింగేశ్వర స్వామి వారిని ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క సతీసమేతంగా దర్శించుకున్నారు. ప్రత్యేక పూజల్లో పాల్గొని స్వామివారి ఆశీస్సులు తీసుకున్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రజలందరికీ మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు. రాష్ట్రం అన్ని రంగాల్లో అభివృద్ధి చెంది సుభిక్షంగా ఉండాలని, ప్రతి కుటుంబం ఆర్థికంగా ఎదగాలని పరమశివుడిని ప్రార్థించినట్లు చెప్పారు. 2047 నాటికి తెలంగాణ రాష్ట్రాన్ని ప్రపంచ స్థాయిలో 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్రవ్యాప్తంగా శివాలయాలకు వచ్చే భక్తుల కోసం ప్రభుత్వం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు. భక్తులకు తాగునీరు, భద్రత, పారిశుద్ధ్య ఏర్పాట్లు సమకూర్చినట్లు వెల్లడించారు. పండుగను శాంతి, సామరస్యాలతో జరుపుకోవాలని ప్రజలను కోరారు. భక్తి భావంతో నిర్వహించే ఈ పర్వదినం సమాజంలో ఆధ్యాత్మిక చైతన్యాన్ని పెంపొందిస్తుందని అన్నారు.



యాదాద్రి భువనగిరి | వార్త వేదిక సూర్య | హైదరాబాద్ సోమవారం, ఫిబ్రవరి 16, 2026

# ఆయనతో వీడియోలు చేసిన తర్వాత ఇంట్లోకి రానివ్వలేదు..

సినిమాల్లో హీరోయిన్‌గా గుర్తింపు తెచ్చుకోవాలనే లక్ష్యంతో సినీ రంగంలోకి అడుగుపెట్టిన నటి ఇనయా సుల్తానా, ఆశించిన స్థాయిలో అవకాశాలు రాకపోయినా తన ప్రయత్నాలను కొనసాగిస్తున్నారు. రియాలిటీ కార్యక్రమం ద్వారా గుర్తింపు పొందిన ఆమె, ప్రస్తుతం సామాజిక మాధ్యమాల్లో చురుకుగా ఉంటూ అభిమానులతో అనుసంధానం కొనసాగిస్తున్నారు. ఇటీవల తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన అనుభవాలను ఒక ఇంటర్వ్యూలో పంచుకోవడంతో మరోసారి వార్తల్లో నిలిచారు. దర్శకుడు రామ్ గోపాల్ వర్మతో కలిసి చేసిన నృత్య వీడియో వైరల్ కావడం తర్వాత తన జీవితంలో అనేక మార్పులు చోటుచేసుకున్నాయని ఇనయా తెలిపారు. ఆ వీడియో కారణంగా కుటుంబ సభ్యులు తీవ్రంగా బాధపడ్డారని, కొంతకాలం పాటు తనను ఇంట్లోకి రానివ్వలేదని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కుటుంబ మద్దతు లేకుండానే సినీ రంగంలోకి వచ్చిన తాను చిన్నప్పటి నుంచే నటిగా ఎదగాలని కలలు కనేదానినని చెప్పారు. వైరల్ వీడియో తర్వాత బంధువుల నుంచి కూడా విమర్శలు ఎదుర్కొన్నానని, ఇంటి నుంచి కేవలం కొద్దిపాటి డబ్బుతో బయటకు వచ్చి హైదరాబాద్‌లో చిన్న చిన్న పాత్రలు చేస్తూ జీవితం సాగించాల్సి వచ్చిందని తెలిపారు. హాస్టల్ ఖర్చులు భరించడానికి కూడా కష్టపడిన రోజులు ఉన్నాయని ఆమె గుర్తుచేసుకున్నారు.

సినీ రంగంలో అవకాశాల కోసం ప్రయత్నించే సమయంలో అనేక ఇబ్బందులు ఎదురయ్యాయని, అనైతిక ఒత్తిడులను ఎదుర్కొన్నానని ఇనయా వెల్లడించారు. అలాంటి పరిస్థితుల్లో కొన్ని అవకాశాలను వదులుకున్నానని, ప్రస్తుతం మాత్రం ఎలాంటి రాజీలు లేకుండా మంచి అవకాశాల కోసం ఎదురు చూస్తున్నానని తెలిపారు. నిజాయితీతోనే సినీ రంగంలో నిలబడాలని తన లక్ష్యమని చెప్పారు. తన వల్ల కుటుంబ సభ్యులు, ముఖ్యంగా తల్లి బాధపడుతున్నారని చెప్పిన ఇనయా భావోద్వేగానికి గురయ్యారు. బయటకు కనిపించే జీవితం ఒకలా ఉంటే, లోపల అనుభవించే బాధలు మరోలా ఉంటాయని, సామాజిక మాధ్యమాల్లో కనిపించే ఆనందం వెనుక ఎన్నో కష్టాలు ఉంటాయని ఆమె తెలిపారు. సినీ ప్రయాణంలో ఎదురైన ఈ అనుభవాలు తనను మరింత బలంగా మార్చాయని ఇనయా సుల్తానా పేర్కొన్నారు.




## భారీ అంచనాల మధ్య విడుదలకు సిద్ధంగా 'పెద్ది'..

**- బుచ్చిబాబు జన్మదినం రోజు అభిమానులకు నిరాశ**

మెగా పవర్ స్టార్ రామ్ చరణ్ హీరోగా రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం పెద్దిపై ప్రేక్షకుల్లో ఆసక్తి రోజురోజుకూ పెరుగుతోంది. 'ఉప్పెన' సినిమాతో దర్శకుడిగా ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్న బుచ్చిబాబు సానా ఈ చిత్రాన్ని గ్రామీణ నేపథ్యంతో కూడిన మాస్ యాక్షన్ కథగా తెరకెక్కిస్తున్నారు. భావోద్వేగాలు, యాక్షన్, గ్రామీణ వాతావరణం కలగలిపిన కథతో సినిమా రూపొందుతుండటంతో మొదటి నుంచే భారీ అంచనాలు నెలకొన్నాయి. ఈ చిత్రంలో జాన్వీ కపూర్ కథానాయికగా నటిస్తుండగా, శివరాజ్ కుమార్, జగపతి బాబు కీలక పాత్రల్లో కనిపించనున్నారు. విభిన్న పాత్రల సమాహారంగా రూపొందుతున్న ఈ సినిమాకు నటీనటుల ఎంపిక కూడా ప్రత్యేక ఆకర్షణగా మారింది. ఇప్పటికే విడుదలైన టీజర్‌కు ప్రేక్షకుల నుంచి మంచి స్పందన లభించింది. తాజాగా ఫిబ్రవరి 15న దర్శకుడు బుచ్చిబాబు జన్మదినం సందర్భంగా చిత్రబృందం ప్రత్యేక వీడియోను విడుదల చేసింది. వీడియోలో కనిపించిన దృశ్యాలు, యాక్షన్ సన్నివేశాలు అభిమానులను ఆకట్టుకున్నాయి. ముఖ్యంగా రామ్ చరణ్ లుక్ మాస్‌గా, తీవ్రతతో కనిపించడంతో సినిమాపై అంచనాలు మరింత పెరిగాయి. అయితే అదే రోజున రెండో పాట విడుదల అవుతుందని అభిమానులు భావించినప్పటికీ, ప్రత్యేక వీడియోతోనే సరిపెట్టడంతో కొంత నిరాశ వ్యక్తమైంది. చిత్రానికి సంగీతాన్ని అందిస్తున్న ఏఆర్ రెహమాన్ పేరు కూడా సినిమాకు మరో ప్రధాన ఆకర్షణగా నిలిచింది. ఇప్పటికే విడుదలైన పాటకు సామాజిక మాధ్యమాల్లో మంచి స్పందన లభించింది. రెండో పాట విడుదలపై త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని సమాచారం. గ్రామీణ నేపథ్యంలో మాస్ యాక్షన్ వినోదంగా రూపొందుతున్న ఈ చిత్రం ఏప్రిల్ 30న ప్రేక్షకుల ముందుకు రానుంది. రామ్ చరణ్ కెరీర్‌లో మరో కీలక చిత్రంగా 'పెద్ది' నిలుస్తుందా అనే ఆసక్తి సినీ వర్గాల్లో నెలకొంది.




## 'స్వయంభూ' టీజర్‌పై చర్చ రగిలించిన నిఖిల్ పోస్ట్..

### ఎవరిని ఉద్దేశించి ఆ వ్యాఖ్య?



థ్రిల్లర్ సినిమాలతో ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న యువ హీరో నిఖిల్ సిద్ధార్థ ప్రస్తుతం భారీ స్థాయిలో రూపొందుతున్న పాన్ ఇండియా చిత్రం స్వయంభూ ద్వారా ప్రేక్షకుల ముందుకు రానున్నారు. ఇటీవల విడుదలైన ఈ చిత్ర టీజర్ మంచి స్పందన అందుకుంది. ఆకట్టుకునే దృశ్యాలు, నేపథ్య సంగీతం, యాక్షన్ అంశాలతో టీజర్ సామాజిక మాధ్యమాల్లో విస్తృతంగా ప్రచారం పొందింది. అయితే టీజర్‌కు వచ్చిన ప్రశంసలతో పాటు నిఖిల్ చేసిన ఒక వ్యాఖ్య సినీ వర్గాల్లో చర్చకు దారితీసింది. సాంకేతిక సమస్యల కారణంగా టీజర్‌ను ఉన్నత స్పష్టతతో మళ్లీ విడుదల చేసిన సందర్భంగా, "ఇటీవల వచ్చిన ఒక సినిమాలా మా చిత్రంలో కృత్రిమ మేధస్సు వినియోగం లేదు" అని ఆయన పేర్కొన్నారు. ఈ వ్యాఖ్యతో సామాజిక మాధ్యమాల్లో ఊహాగానాలు మొదలయ్యాయి. ఇటీవల కొన్ని చిత్రాల్లో కృత్రిమ మేధస్సు ఆధారిత సాంకేతిక వినియోగంపై విమర్శలు వచ్చిన నేపథ్యంలో నిఖిల్ వ్యాఖ్యకు మరింత ప్రాధాన్యం లభించింది. ఆయన ఏ చిత్రాన్ని ఉద్దేశించి మాట్లాడారన్న దానిపై స్పష్టత లేకపోయినా, ఈ వ్యాఖ్య పరిశ్రమలో సాంకేతిక వినియోగంపై మరోసారి చర్చ మొదలయ్యేలా చేసింది. కొంతమంది నిఖిల్ పారదర్శకతను అభినందిస్తుండగా, మరికొందరు పోలిక అవసరం లేదని అభిప్రాయపడుతున్నారు. మొత్తంగా టీజర్ కంటే ఎక్కువగా ఈ వ్యాఖ్యే చర్చనీయాంశంగా మారింది. ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్న 'స్వయంభూ' చిత్రానికి ఈ వివాదం అదనపు ప్రచారం తెచ్చిందనే అభిప్రాయం వ్యక్తమవుతోంది. విడుదల తేదీపై త్వరలో అధికారిక ప్రకటన వచ్చే అవకాశముందని చిత్రబృందం సూచిస్తోంది.

## ఎంగేజ్‌మెంట్ విషయం దాచిన హీరో..

**- డేటింగ్ పేరుతో మోసం చేశాడన్న మమతా మోహన్‌దాస్.**

మమతా మోహన్‌దాస్ దక్షిణాది సినీ పరిశ్రమలో తనకంటూ ప్రత్యేక గుర్తింపు సంపాదించుకున్న నటి. టాలీవుడ్ ప్రేక్షకులకు 'యమదొంగ' సినిమాతో మరింత చేరువైన ఆమె, నటిగా మాత్రమే కాకుండా గాయనిగానూ మంచి పేరు తెచ్చుకున్నారు. మలయాళ చిత్రసీమలో కెరీర్ ప్రారంభించిన మమతా, తరువాత తెలుగు, తమిళ భాషల్లోనూ వరుస అవకాశాలు అందిపుచ్చుకుని ప్రేక్షకాదరణ పొందారు. సహజమైన నటన, అందమైన తెరపై కనిపించే తీరు, మృదువైన గాత్రం ఆమెకు ప్రత్యేకమైన అభిమాన వర్గాన్ని ఏర్పరిచాయి. అయితే కెరీర్ సాఫీగా సాగుతున్న సమయంలోనే ఆమె వ్యక్తిగత జీవితంలో తీవ్ర సవాళ్లు ఎదురయ్యాయి. 2009లో క్యాన్సర్ నిర్ధారణ కావడం సినీ వర్గాలను కలిచివేసింది. దీర్ఘకాల చికిత్స అనంతరం కోలుకుని మళ్లీ సినిమాల్లోకి రీఎంట్రీ ఇచ్చిన ఆమెకు 2013లో మరోసారి అదే వ్యాధి తిరగబెట్టింది. అంతేకాకుండా విటిలిగో సమస్యను కూడా ధైర్యంగా ఎదుర్కొన్నారు. ఈ కష్టకాలాన్ని అధిగమిస్తూ క్యాన్సర్ సర్వైవర్‌గా నిలిచి అనేక మందికి స్ఫూర్తిగా మారారు. కొంత విరామం తర్వాత మళ్లీ సినిమాల్లోకి వచ్చి తన నటనతో ప్రేక్షకులను ఆకట్టుకున్నారు. ఇటీవల ప్రముఖ నటి సుహాసిని మణిరత్నం నిర్వహించిన పాడ్‌కాస్ట్‌లో పాల్గొన్న మమతా, తన వ్యక్తిగత జీవితానికి సంబంధించిన కొన్ని విషయాలను బహిరంగంగా పంచుకున్నారు. ప్రేమ, డేటింగ్ విషయాల్లో ఎదురైన చేదు అనుభవాలను వెల్లడిస్తూ, క్యాన్సర్ తర్వాత జీవితాన్ని సానుకూలంగా చూడాలని భావించానని చెప్పారు. మలయాళ పరిశ్రమకు చెందిన ఓ నటుడు తనను డేటింగ్‌కు ఆహ్వానించాడని, కుటుంబ సభ్యుల అనుమతితో ఆ పరిచయాన్ని కొనసాగించానని తెలిపారు. అయితే ఆ వ్యక్తికి అప్పటికే మరొకరితో నిశ్చితార్థం జరిగిన విషయం తర్వాత తెలిసిందని పేర్కొన్నారు. ఈ విషయం తనను మానసికంగా తీవ్రంగా కలిచివేసిందని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. తరువాత మరో వ్యక్తితో పరిచయం ఏర్పడినా, అతను ప్రేమ కంటే తన కెరీర్‌కే ప్రాధాన్యం ఇచ్చాడని చెప్పడంతో ఆ బంధం కూడా ముగిసిపోయిందని తెలిపారు. ఈ అనుభవాలన్నీ తనకు జీవితంలో ముఖ్యమైన పాఠాలు నేర్పాయని, ఇప్పుడు తాను మరింత బలంగా మారానని మమతా పేర్కొన్నారు. వ్యాధులతో పోరాడి గెలవడమే కాకుండా, వ్యక్తిగత జీవితంలో ఎదురైన నిరాశలను కూడా ధైర్యంగా ఎదుర్కొన్న ఆమె ప్రయాణం అనేక మందికి స్ఫూర్తిదాయకంగా నిలుస్తోంది.



Printed, Published and Owned by **POLOJU SRINIVASA CHARY,** and **Printed at SURYA DIGITAL PRINTERS,** H.NO 1-32 Markondeya Nagar, Choutuppal Muncipality, Yadadri Bhuvanagiri District, Telangana State 508252, Published at H.NO 1-32, Markondeya Nagar, Choutuppal Muncipality, Yadadri Bhuvanagiri District, Telangana State 508252., **EDITOR : POLOJU SRINIVASA CHARY. RNI NO : TGTEL/25/A0305,** Cell : 9985389183., **Email id : vaarthavedhikasurya.yadadri@gmail.com**